Entered

ఆదివారం

ప్రజాశక్తి

నవంబర్ 21, 2004





కథ కంచికి మనం...?

హ్యాపీ బర్త్‌డే

(21-11-2004 నుంచి 27-11-2004 వరకు)

పి. జూహీ నాగశ్వేత
3సం॥, 21.11.2001
రమాదేవి-లక్ష్మణ్ కిరణ్
ఆగిరిపల్లి-కృష్ణా

ఎస్. రాజ్యలక్ష్మి
1సం॥, 21.11.2003
శ్రీదేవి-గణపతి
మంచాల-గుంటూరు

రష్మీతంబిక
నవంబర్-21
భవాని-రాజు
కొరుప్రోలు-విశాఖ

విఘ్నేష్‌రెడ్డి
1సం॥, 21.11.2003
విజయలక్ష్మి-గణేష్‌రెడ్డి
బిక్‌నూరు-నిజామాబాద్

పి. సంఘవి
5సం॥, 21.11.1999
సునీత-భాస్కర్
హైదరాబాద్

సిహెచ్. సంతోష్ కుమార్
నవంబర్-22
బాలమణి-సాయికుమార్
మాసానిపల్లి-నిజామాబాద్

భగత్
9సం॥, 22.11.1995
లక్ష్మి-అల్లూరయ్య
కుషాయిగూడ-హైదరాబాద్

వై. సుప్రియ
5సం॥, 22.11.1999
సునీత-రవీందర్
సంగారెడ్డి-మెదక్

తరుణ పాల్
1సం॥, 23.11.2003
ప్రవిత-రాజు
ఎన్.జి.ఓ.కాలనీ-అనకాపల్లి

ఇ. ఆర్యన్
1సం॥, 23.11.2003
సుగంధ-రాంవిలాస్
ఆదిలాబాద్

పి. శోభన్
3సం॥, 24.11.2001
లీలామాధవి-శ్రీనివాసరావు
మంగళగిరి-గుంటూరు

వి. పప్పి
2సం॥, 24.11.2002
శాంతి-నాగేశ్వరరావు
నిడదవోలు-ప॥గో

డి. రెడ్డి కిషన్
2సం॥, 24.11.2002
వసంతకుమారి-రఘురాం
సోమల

బి. గాయత్రి
నవంబర్-11
సూర్య-విలాస్
అంబేద్కర్‌నగర్-ఆదిలాబాద్

డి. అంకిత
26.11.2002
సుజాత-విజయ్‌కుమార్
గొట్టిపల్లి-విశాఖ

లాలస
3సం॥, 27.11.2001
గాయత్రి-చంద్రశేఖర్
చిత్తూరు

ఎం. సుచిత్ర
1సం॥, 27.11.2003
శ్వేత-సునీల్
గోల్‌నాక-హైదరాబాద్

దర్పణ్ జైశ్వాల్
3సం॥, నవంబర్-2001
సీమ-ధర్మేష్

బి. నిహాల్ కుమార్
7సం॥, నవంబర్-1997
పద్మ-మనోహర్
మధురానగర్-రంగారెడ్డి

హెచ్. సాయి అనూష
5సం॥, నవంబర్-1999
శ్రీలత-మోహన్
విద్యానగర్-హైదరాబాద్

లీడర్స్ మెయిల్

టు
ది ఎడిటర్, ప్రజాశక్తి
ఆదివారం అనుబంధం



హింసానందులు

హింసను ప్రోత్సహించే సినిమాలకు నందులు అనర్హులు. కాని అవే నందులను ఆకర్షిస్తున్నాయో, నందులే అటుపోతున్నాయో కాని అలాంటి హింసాప్రవృత్తులను చూపే సినిమాలకే నందులు. ఒక్కడు, స్వర్ణక్కలు దీనికి తార్కాణం. ఫ్యాక్షను చిత్రాలకు సైతం నంది. జ్యూరీ చైర్మన్ గుమ్మడి గారన్నట్లు సినిమాలు రాసి పెరుగుతుంది. కాని వాసి తగ్గుతోంది. కాని రాష్ట్రంలో ఎందుకు పనికిరావనుకున్న, అవార్డులకు అనర్హం అనుకున్న సినిమాలకు జాతీయ స్థాయి ఉత్తమ చిత్రాలుగా ఎన్నుకోవడం నిజం నిలకడమీద బయటపడినట్లుగా వుంది. ప్రభుత్వం చిత్తశుద్ధితో నందులను ప్రక్షాళనం చేస్తే నందియే శివనంది అవుతుంది.

– పెందోట వెంకటేశ్వర్లు,
ముక్తలక్ష్మాపూర్, మెదక్ జిల్లా

సినీనందుల సందడి

నవంబర్ 7, 2004 ఆదివారం ప్రజాశక్తి కవర్ స్టోరీ సినీ అవార్డుల సందడి!



"తెరనిండా రక్తపాతం, ద్వంద్వార్థాల సంభాషణలు బట్టపీలికల్తో శరీరాన్ని కప్పుకొనే నటీమణులున్న సినిమాకే ఎంట్రీగా వస్తున్న వ్యవస్థ! దానికి తోడ్పడే సెన్సార్ బోర్డ్‌నే నిందించవలసి వస్తోంది. ఈ సంచిక రెండవ విశేషం? పుస్తక పరిచయం భగత్‌సింగ్ రచనలు ఎప్పటికీ ఉత్తేజమే "నా నెత్తురూ వృధాకాదు అన్న భగత్‌సింగ్ మాటలు! నేటి భరత్‌ఖండ వేర్పాటువాదులందరికీ" శూలాల్లాగా వుంటవి! ఈ సంగతి ప్రభుత్వం కూడా గమనించి ఆ రచనలను నేటి విద్యార్థి లోకానికి పాఠ్యాభాగాలుగా బోధించాలి.

– సి.రామకోటేశ్వరరావు,
ఎనికేపాడు, కృష్ణాజిల్లా



కథ బాగుంది

ఈ నెల 7వ తేదీ అనుబంధంలో ప్రచురించిన కథ బాగుంది. 'లీజు బస్సు... అద్దె బతుకు' కథ రచయిత చక్కగా వివరించారు. ప్రైవేటు కాంట్రాక్టు బస్సులతో ప్రయాణికులు పడుతున్న పాట్లు కథలో రాశారు. కవర్ పేజీ బాగుంది. నంది అవార్డుల ప్రత్యేకతను కవర్ స్టోరీలో వివరించారు. నంది అవార్డుల పుట్టుపూర్వోత్తరాలన్నీ కవర్ స్టోరీలో వున్నాయి.

– షేక్ జానిబాష,
ఇంకొల్లు, ప్రకాశం జిల్లా

హైబ్రిడ్

దశాబ్దం క్రింది వరకు రైతులు అన్నదాతలుగా వర్ధిల్లిన వారు నేడు రుణదాతలై అన్నమో రామచంద్రా అంటున్నారు. దీనికి కారణాలు రెండు. ఒకటి విత్తనాలు, రెండు కాలం చెల్లిన విత్తనాలు, వేసినా మెలవవు మొలచినా కాయవు. ఇలాంటి కల్తీలతో రైతు నిత్య శోకితుడు. వర్షాలు సరైన కాలంలో కురవకపోవడం లేదా అతివృష్టి. ఇక 'కోలాహలం' గురించి భలేగా వుంది. కోలాలు పల్లెలో అధికంగా అమ్ముడవటం ఎవరికైనా విడ్డూరమే. కాని పెస్టిసైడ్స్ అధికంగా ఉన్నందుకు దానికే పురుగుల మందుగా చల్లుతున్నదని వ్యంగ్యోక్తిగా వుంది. ఈ వారం జీవనశైలి కనువిప్పుగా వుంది.

– పెందోట రామకృష్ణ,
ఒడ్డిపడగ, మెదక్ జిల్లా

కళాభివందనాలు

ఆదివారం అనుబంధం కళాసాహితి శీర్షికన 'పేరులేనోడు ఈ శిల్పి' రాసిన వ్యాసం బాగుంది. ప్రతిదీ వ్యాపార సరుకుగా మార్చివేయబడుతున్న నేటి సమాజంలో మారియప్పన లోకనాథం మారుబేరగాళ్ళ వలలో చిక్కక తన వస్తువును తానే అమ్ముకోవడం విశేషం. కళా హృదయానికి కళాభివందనాలు.

– భరతేశ్వరరావు,
జెమిస్తాన్‌పూర్, హైదరాబాద్

ఒకసారిలా రండి!

రహస్యాన్ని -

రహస్యంగానే పోషించాలి!

పదిమందిలో-

ప్రకటించడం పద్ధతి కాదు!

వెంకట్రామయ్య కూతురికి పెళ్ళి చూపుల తతంగం!

పెళ్ళి పెద్దగా మనల్ని ప్రత్యేకంగా ఆహ్వానించేరు. అదే రోజు గోదావరిలో మనం విశాఖపట్టణం ప్రయాణం పెట్టుకున్నాం. రైలు వేళకి పెళ్ళి చూపుల తతంగం పూర్తవుతుందని వెంకట్రామయ్య హామీ యివ్వడంతో సరే కానివ్వండన్నాం!

సూటూబూటూ తొడుక్కున్న పెళ్ళికొడుకు దొరబాబులాగా ఎంతో దర్జాగా వున్నాడు. అతన్ని చూడగానే ఉలిక్కిపడతాం. గొప్ప షాకుతింటాం!

ఏడాది క్రితం కాకినాడ హోటల్లో వ్యభిచార నేరానికి ఇదే దొరబాబుని పోలీసులు జీపు ఎక్కించడం మనకళ్ళతో మనమే చూసేం!

ఈ విషయం పదిమందిలో ముచ్చటించడం పద్ధతి కాదు. మనకెందుకొచ్చిన గొడవని నోరుమూసుకుని మనం గోదావరిలో కాలు పెడితే - పెళ్ళి కూతురి బతుకేంగాను?

పెళ్ళికొడుకు హాబీలు తెలీక తొందరపడి వెంకట్రామయ్య తాంబూలాలిచ్చేసుకుంటే - ఆ తర్వాత తన్నుకు చావాల్సిందేగా?

ఇలాంటప్పుడు -

ఒకసారిలా రండని వెంకట్రామయ్యని పక్కకి తీసుకెళ్ళడమొక్కటే తక్షణ కర్తవ్యం!

రాష్ట్ర అసెంబ్లీలో... దేశ పార్లమెంటో.... ఎక్కడైతేనేం అక్కడా ఇలాంటి దృశ్యాలు చూడొచ్చు.

అటు అధికార పక్షులు... ఇటు ప్రతిపక్షులు ఎవరికి వారు ఇలా పక్కకు వెళ్ళడం కోసం... "ఒకసారిలా రండ"నే రాజకీయం వారి వారి కర్తవ్యం.

అంతేతప్ప-

ప్రతి ఆఫ్టరాల్ చిన్న విషయం పక్కకి తీసుకెళ్ళి మాటాడే పద్ధతిని జీవితాదర్శంగా పెట్టుకుంటే దెబ్బతింటాం!

అవతల మనిషి వాచీ పెట్టుకున్న పాపానికి - అతన్ని పక్కకి తీసుకెళ్ళి ఎంతో రహస్యంగా టైమెంతయిందని అడిగితే చెప్పుతో కొడతాడు. అప్పుడు మనటైం బాగోలేదని సరిపెట్టుకోవాలి. తర్వాత మీ ఇష్టం!

✤

ఈ సంచికలో . . .

ఓరా! ... 3
కార్టూన్ కదంబం... ... 4
కవర్ స్టోరీ ... 5
జీవనశైలి ... 10
బాలల కథ ... 11
బాలనేస్తాలు ... 12
కచేరి ... 16
ఇంతిసంగతులు ... 17
ఆరోగ్యం ... 18
పుస్తక పరిచయం ... 20
న్యాయసలహాలు ... 24

ఇంకా...



ఆత్మహత్య కథ ... 8, 9

వీరనారి పుల్లమ్మ
రియల్ స్టోరీ ... 14



ఉద్యానవనాల బెంగుళూర్
టూరిస్ట్‌గైడ్ . . . 21

నిరంతర సాహిత్య సాంస్కృతిక రంగాల కృషీవలుడు
కళాసాహితి . . . 22, 23

ఓరా!

వీర... అప్పనంగా....!

అడవి దొంగో...దొరో గానీ వీరప్పన్‌ను పట్టేసుకున్నందుకు ఇచ్చిన బహుమానం ఎవరో దొంగ కొట్టేశాడుట! వీరప్పన్‌ను పట్టుకున్నందుకు తమిళనాడు ప్రభుత్వం స్పెషల్ టాస్క్ ఫోర్స్ కానిస్టేబుల్ సి అరుల్‌ప్రకాష్‌కి ఓ బంగారు పతకం, ఇంటిస్థలం పట్టాతో పాటు మూడులక్షల చెక్ ఇచ్చింది. ముఖ్యమంత్రి జయలలితమ్మ ఇచ్చిన వాయనం పుచ్చుకుని బ్యాగ్‌లో దాచుకున్నాడు. మద్రాసునుంచి తన స్వస్థలం మధురై వెళ్ళి అమ్మకు తను తెచ్చిన తాయం చూపెడదామని బ్యాగులో చెయ్యిపెట్టి తీస్తే ఏముందీ...ఉత్తచెయ్యే బయటకొచ్చింది. దొంగల్ని పట్టే ఆ పోలీసు బాబాయ్ బ్యాగ్‌కి ఏ దొంగో కన్నమేశాడు. సదరు ఆ స్పెషల్ టాస్క్ జవానుకి వీరప్పన్ గుర్తొచ్చాడేమో... ఒక్కసారిగా ఉలిక్కిపడ్డాడు. వైద్యంపేరుతో నమ్మించి ఆ మీసాల వీరయ్యను తామే కదా తీసుకువచ్చి ఎన్‌కౌంటర్ ఖాతాలో జమ రాసేసింది. మరి ఈ చేతివాటం ఏ దొంగపనో? అది ఎక్కడ చెప్పుకోవాలో తెలీక లబోదిబో. లక్కు బ్యాడో...బ్యాడ్‌లక్కో..ఏదోహటి అనేయండి మరి!!

కళకేది అనర్హం?!

'కాదేదీ కవితకనర్హం' అన్నాడుకదా మన మహాకవి. తమ కళక్కూడా అదే రూలు అంటున్నారు కొందరు కళాకారులు. అలాంటివాడైన ఆర్టిస్ట్ జాన్ డెహిసెన్ ఆస్ట్రేలియాలోని బోండీబీచ్‌లో ఇదుగో...ఇలా చెప్పులతో ఓ పెద్ద కళాఖండాన్ని నిలబెట్టాడు. ఈ కళాప్రదర్శనరోజున బీచ్‌లో చెప్పులిడిసి సముద్రస్నానాకెళ్ళి తిరిగొచ్చినవారు తమ చెప్పులు కనబడకపోతే లబ్బున గోలెట్టాల్సిన పనిలేదు. పెద్దసైజు బ్రాందీ బాటిల్‌సైజులోని ఆ కళాఖండంలో వెతుక్కోవడమే. ఆ కళాప్రదర్శన పూరాగా అయ్యేదాక వేచిఉండగల్గితే మళ్ళీ తమ చెప్పులనే తొడుక్కునెళ్ళొచ్చునంటున్నాడు జాన్ డెహిసెన్.

ధూమసింహాసనంపై...

సిగరెట్టూ...సిగరెట్టు కాల్చిన మనిషి ఇద్దరూ ఒక్కటేనని చివరకు 'మిగిలేది' చెబుతోంది. కాల్చినాక అదీ, కాల్చి కాల్చి ఆ వ్యక్తి అయ్యేది బూడిదగానే కదా మరి! 'స్మోకింగ్ ఈజ్ ఇన్జ్యూరియస్ టూ హెల్త్' అని తను కాలుతూ కాల్చేసే దాని ఒంటిపై ఎన్ని రాతలు రాస్తేనేం? 'పొగతాగనివాడు దున్నపోతై పుట్టున్' అంటూ రాగాల్తీసే గిరీశాల్ని ఏటా నాల్గువేల మందిని చేర్చుకుంటూనే వున్నాయి సిగరెట్ల కంపెనీలు. సిగరెట్ల అడ్వర్‌టైజ్‌మెంట్లు అచ్చొత్తే మీడియా కేంద్రాలకు ధూమపానాన్ని వ్యతిరేకించే విద్యార్థులు కొందరు ఎర్రటి గుడ్డ కట్టిన కుండల్ని పంపారు. వాటిని తెరిస్తే కొద్దిగా బూడిదతో పాటు సిగరెట్టు పీక కూడా దర్శనమిస్తోందిట. "ధూమ సింహాసనమెక్కేవారెవరో రండి. ఈ కుండలో బూడిదగా రూపాంతరం చెందండి" అంటున్నారు ఆ పొగతాగుడు వ్యతిరేక విద్యార్థి బృందం.

కార్టూన్ కదంబం





"కథ కంచికి...మనం ఇంటికి" అని మనం చిన్నప్పటి కథలకు ముగింపుగా వినేవాళ్ళం. ఈనాటి 'వివాదాల కంచి కథ' కంచికి ఎలా చేరుతుందో చూడాలి.



తమిళనాడులోని కాంచీపురంలో కంచి కామకోటి శంకరమఠం ఉంది. కంచిలో జరిగిన హత్య, దాని తరువాత పరిణామాలను సంఘపరివార్ సంస్థలు ఉపయోగించ బూనుకున్న విధం చూడబోతే అలా అనిపిస్తోంది. 'గోతి కాడ నక్క' అవతారమెత్తుతూనే ఉన్న ఈ మత ఉన్మాదోపాసకులకు మొన్నటి ఎన్నికలలో అధికార యోగం కోల్పోయినప్పటి నుంచీ ఏమీ పాలుపోవడం లేదు. జయేంద్ర సరస్వతి అరెస్టును ఒక వివాదంలా రగిలించి, తమ రాజకీయపాచికలేవన్నా వేయవచ్చేమోనని చూస్తున్నారు.

కథ కంచికి... మనం...?!

శంకర్

ఆధ్యాత్మిక సంస్థలను తమవిగా చేసుకునే ఈ మతోన్మాదుల ప్రయత్నాలు ప్రమాదకరమైనవి. అందుకే ఈ 'కంచి కథ' కంచికి చేరే దారిలో మనం మన ఇంటికి క్షేమంగా వెళ్ళాలి కదా...అందుకు ప్రజలందరం ఏ జాగ్రత్తలు తీసుకోవాలో చక్కగా ఆలోచించుకోవాలి.

శంకరమఠాలు-ఆవిర్భావం

కేరళలోని కాలడి గ్రామంలో జన్మించిన ఆది శంకరాచార్య తాను మొట్టమొదటి పీఠాధిపతిగా శంకరమఠాలను ప్రారంభించారు. అప్పటికున్న అనేక మతభావనలకు భిన్నంగా తనదైన భావాలను ఒక సిద్ధాంతంగా ప్రవేశపెట్టారు. ఉపనిషత్తుల నుంచి గ్రహించిన కొన్ని సూత్రాలను తన సిద్ధాంతానికి ఆసరా చేసుకున్నారు. అప్పటికున్న మత తాత్విక ఆలోచనల మధ్య విలక్షణంగా "అద్వైతం" తన సిద్ధాంతంగా తీసుకువచ్చారు. కొన్ని ఆధారాల ప్రకారం క్రీ.శ. 482లో ఈ అద్వైత సిద్ధాంతం ద్వారా ఆదిశంకరాచార్యుడు తన తాత్వికతను ప్రచారం చేశారు. ఈ అద్వైతమే కాదు జైన, బౌద్ధ తాత్వికతలను వాటి ప్రవక్తలు సన్యాసులుగా, సర్వసంగపరిత్యాగులై, భిక్షాటన చేస్తూ తమ సిద్ధాంతాలను ప్రచారం చేశారు. అదేవిధంగా ఆదిశంకరాచార్యుడు కూడా కేవలం తన 32 ఏళ్ళ జీవితంలో భిక్షువుగానే జీవించారు. నలుగురు శిష్యులను నలుదిక్కులకూ పంపి నాలుగు పీఠాలు స్థాపించారు. ఉత్తరాన బదరీనాథ్‌లో జ్యోతిష్‌పీఠం, దక్షిణాన శృంగేరీలో శారదాపీఠం, తూర్పున ఒరిస్సా- పూరీలో గోవర్ధనపీఠం, పశ్చిమాన ద్వారకలో కాళికాపీఠం అనే నాలుగు పీఠాలను తన పేరున శంకరమఠాలుగా ఏర్పాటు చేశారు. వీటిని ఆదిశంకరాచార్యుడే స్వయంగా స్థాపించినట్లు అందరూ అంగీకరిస్తున్నారు. రాతపూర్వక చరిత్ర నమోదు సాక్ష్యాలు కూడా ఉన్నాయి. కానీ ప్రస్తుతం తాజాగా వివాదంతో రగిలిపోతున్న కంచి కామకోటిపీఠం స్థాపన గురించి ఆనాడూ వివాదమే. దీనిని కూడా ఐదవపీఠంగా ఆదిశంకరాచార్యులవారే స్థాపించారని కొందరు చెబుతున్నారు. నేడూ ఆ ప్రచారపుణ్యాన ఆ పీఠాన్ని కొనసాగిస్తున్నారు.

అప్పటినుంచి ఇప్పటిదాకా...

కంచి కామకోటి మఠం వారు నిర్వహిస్తున్న వెబ్‌సైట్ సమాచారం ప్రకారం ఆది శంకరాచార్యుడు నుంచి నిన్నటి పరమాచార్య చంద్రశేఖరేంద్రసరస్వతి స్వామిగళ్ వరకూ 68 మంది పీఠాధిపతులుగా ఉన్నారు. వీరు 13వ ఏట సన్యాసాశ్రమాన్ని స్వీకరించారు. ఆ తరువాత శంకరాకార్యుడుగా బాధ్యతలు చేపట్టి ఆయన మరణించిన 100వ ఏడాది వరకూ పరమాచార్యగా వున్నారు. శంకరాచార్యులుగా పరమాచార్య వరకూ సాధ్యమైనంత వివాదరహితంగానే నడుచుకున్నారని తెలుస్తోంది. వరమాచార్యులవారు ఎంతో పరమతసహనం కనబర్చేవారు. ఆయన వద్దకు అనేకమంది క్రైస్తవ, ముస్లిం మతాచార్యులు వచ్చి, వేదాంత, సైద్ధాంతిక చర్చలు చేసి, ఒక రకమైన సంతోషాన్ని కనబరిచి తిరిగి వెళ్ళేవారట. 69వ పీఠాధిపతి అయిన జయేంద్రసరస్వతి మాత్రం సన్యాస ధర్మాలనూ, సత్యం-ధర్మం లాంటి సాధారణ ప్రమాణాలను కూడా పాటించలేకపోయారని విమర్శకు గురయ్యారు. ఆవేశపరునిగా, స్థిరమైన ఆధ్యాత్మిక ఆలోచనలు లేనివారుగా, రాజకీయాలతో సాంగత్యం కలవారుగా పేరుపడ్డారు. ఏడేళ్ళ క్రితం జయేంద్రసరస్వతి 21రోజులు పైగా మాయమై వార్తల్లో ముఖ్యాంశం అయ్యారు. ఆనాటి అంతర్థానం గురించి నేటికీ



వీరి కంటే ఐదేళ్ళకోసారి మారే రాజకీయనాయకులే నయం!



ధాశరధి రంగాచార్యతో ఇంటర్వ్యూ

(దాశరథి రంగాచార్య ఒక విలక్షణమైన భారతీయ ఆధ్యాత్మిక, సామాజిక సాహిత్యవేత్త. తెలంగాణా సాయుధ పోరాట కార్యకర్త. ఆ పోరాటంపై అనేక నవలలు రచించిన వారు. వేదాలను తెలుగులోకి అనువదించిన మొదటివ్యక్తి. మానవీయత, సత్యం,ధర్మం, సహజీవనం తదితర మానవీయ విలువల దృష్టిలోంచి నేటి కంచి కామకోటి పీఠాధిపతి అరెస్టు, దీనిని తమ మతోన్మాద రాజకీయాలకు ఒక పాచికగా ఉపయోగించచూస్తున్న శక్తుల పట్ల ఆయన చాలా నిర్మొహమాటంగా చెప్పారు.)

ప్ర. నేటి కంచికామకోటి పీఠాధిపతుల గురించి చెప్పండి.

నేడున్న మఠాలు, పీఠాలలో కంచికామకోటి మఠం చాలా పవర్‌ఫుల్. ఆర్థికంగా వేలకోట్లరూపాయల నిధులు కలిగివుంది. జయేంద్ర సరస్వతి ఇదివరకటి స్వాములకంటే ఎక్కువగా రాజకీయాలతో సంబంధం పెట్టుకుని ఉన్నాడు. చాలా చాలా విషయాల్లో జోక్యమైపోతున్నాడు. ఈయననేమన్నా పిలిచి అయోధ్య విషయంలో మధ్యవర్తిత్వం వహించమన్నారా? ఈయనకు దేనికి అని అనాడే అన్నాను. పీఠాధిపతులు అరిషడ్వర్గాలను విడనాడాలి. ఆస్తి, అధికారం, ఆధిపత్యం లాంటి విషయాల జోలికి పోకూడదు. అసలు సన్యాస ధర్మం ఆచరించాల్సినవారికి ఈ వేలకోట్లాది రూపాయల ఆస్తులేంటి? దానిపై ఏ ప్రభుత్వమూ పట్టించుకున్న పాపాన పోలేదు. వీళ్ళేమో ఒక్కసారి పీఠాధిపతులుగా ఎంపికయితే జీవితాంతం ఉంటారాయె. వీళ్ళ కన్నా ఐదేళ్ళకొకసారి మారే రాజకీయనాయకులు నయం. అలాంటి సమయ నిర్దేశిత నియామకం ఈ పీఠాలకు కూడా రావాలి.

ప్ర. కంచి కామకోటి మఠం ఎదుర్కొంటున్న పరిస్థితి గురించి మీరేమంటారు?

దీని గురించి ఎవరూ ఏం రాయలేకున్నారు. అసలు మనదగ్గర ఈ మఠాలకు చెందిన వివరాలన్నీ పూర్తిగా లేవు. వీటి వెనుక వేలాది కోట్ల రూపాయల ఆస్తి వివాదాలున్నాయి. పీఠాధిపతికి రాజకీయాల అండలున్నాయి. మీడియా మాట్లాడలేకపోతోంది. ఈ మఠాలకున్న ఆస్తుల వినియోగ విధులను ఈ పీఠాధిపతుల విధులనుండి వేరు చేయాలి. సన్యాసాశ్రమ ధర్మాలను పాటించాల్సిన ఆచార్యులకు వీటిని దూరంగా ఉంచాలి. ఒక్కమాటలో లౌకిక విధులు, అలౌకిక విధులు వేరుచేయాలి. లౌకిక విధులలో మఠాలకు చెందిన ఆర్థిక వ్యవహారాలను ఎండోమెంటు లాంటి ప్రభుత్వ సంస్థలు నిర్వహించాలి. ఇన్ని వేలకోట్ల రూపాయలు నిధులుండటమంటే అదొక కార్పోరేట్ సంస్థ అన్నట్టు కదా!

ప్ర. దాతల, భక్తుల విరాళాల రూపేణ నిధులొస్తాయి కదా...?

అవి సద్వినియోగం కావడంలేదనిపిస్తోంది. ఇన్నాళ్ళలో ఏ ఒక్క గిరిజనుడి వద్దకో, హరిజనుడి వద్దకో వెళ్ళి వాళ్ళకు చెప్పి అద్వైతంలోకి తెచ్చిందీ లేదు. వీళ్ళ కార్యక్రమాలు, మఠాలలో చేరుతున్నదీ ఎవరో వారి పేర్ల చివర్లు చూస్తే చాలు. అర్థమైపోతుంది. ధనమనేది ఉన్నచోటే ఇన్ని గొడవలూ...రాద్ధాంతాలూనూ. ఇలాంటి నిధులపై ప్రభుత్వ అజమాయిషీ ఉండటం లేదు.

ప్ర. జయేంద్రసరస్వతి అరెస్టు హిందూమతంపై జరిగిన దాడి అంటున్నారు.

జయేంద్రసరస్వతి ఒక హత్యానేరారోపణకు గురయ్యాక ఆయన శంకరాచార్యుడు కాజాలడు. కేవలం జయేంద్రసరస్వతి మాత్రమే. అయినా ఒక స్వామీజీ అరెస్టు అయితే మొత్తం హిందూ మతానికేం కాదు. శంకరమఠం ఒకేఒక్క అద్వైత సిద్ధాంతానికి మాత్రమే ప్రతినిధి.

అద్వైతమొక్కటే మొత్తం హిందూ మతం కాదు. హిందూ మతానికి ఏ ఒక్కరో ప్రతినిధి కాదు. అది అనేక తాత్వికతల, మతాల సమావహారం. మరో విధంగా చెప్పాలంటే హిందూ అనే మతం లేదు. సింధు అనే పదం పలకలేని ఒక ఇస్లాం పాలకుడు పలికిన పదం అది. అసలు మతం అనే పదమే విభేదాల సృష్టికోసం ఇంగ్లీషువాడి పనితనం. అయినా ఆ మాట అంటున్నది విశ్వహిందూపరిషత్, బిజెపిలే కదా. వాళ్ళ పనే వివాదాలు రేపడం అయినప్పుడు అలా కాక ఎలా అంటారు?

ప్ర. పీఠాధిపతిగా జయేంద్రసరస్వతిపై మీ అభిప్రాయం.

ఈయన చపలచిత్తుడు. ఆవేశపరుడు. ఏం చెప్తాడో, ఏం చేస్తాడో అతనికే తెలియదు. అసలు ఇలాంటివాడిని ఆ పరమాచార్య తన వారసుడిగా ఎలా ఎంపిక చేశారో అనిపిస్తుంది. హత్యానేరం ఆరోపణకు గురై జైలుకి పోవాల్సివచ్చింది కదా. అప్పుడు తన చేతిలోని పీఠం యొక్క దండం, విధులు వేరే వారికి అప్పజెప్పి వెళ్లాలి. అలాకాకుండా తనవెంట పట్టుకుని వెళ్ళి పీఠం ఆచారాన్ని తప్పాడు. ఇన్ని కోట్లరూపాయల నిధులను కలిగివుండటం, మర్డర్ చేశాడనే ఆరోపణకు గురికావడం అద్వైతానికే సిగ్గుచేటు.

రహస్యమే. ఒక క్రిమినల్ నేరారోపణతో కారాగారవాసానికి వెళ్ళాల్సివచ్చిన మొట్టమొదటి పీఠాధిపతి కూడా వీరే అవ్వడం గమనార్హం. రేపో మాపో వీరి స్థానంలో పీఠాధిపతిగా పీఠమెక్కబోతున్నది చినస్వామి విజయేంద్రసరస్వతి. ఆయన నియామకమే రాజకీయ నాయకుల ప్రమేయంతో జరుగుతోందనే ముద్ర పడింది. స్వయాన ఆయన తమ్ముడైన రఘు కాంచీపురంలోని హత్య కేసు అనుమానితుడుగా పేపర్ వార్తలకు ఎక్కి ఉన్నాడు. ఒక రాజకీయ, మత సంస్థ నిర్దేశంతో చేస్తున్న యజ్ఞాన్ని కూడా

ఆపి, హుటాహుటిన మందీ మార్బలంతో 12 టాటా సుమోల లాంటి విదేశీవాహనాలతో పెద్ద కాన్వాయ్‌గా కంచికి చేరారు. ఇలా కంచికి చేరిన చినస్వామి విజయేంద్ర సరస్వతి 70వ పీఠాధిపతి కానున్నారు.(ఇది రాసే సమయానికి అధికారిక ప్రకటన రాలేదు)

సెప్టెంబర్ మూడు

కాంచీపురంలోని వరదరాజస్వామి ఆలయం మేనేజరుగా పనిచేస్తున్న శంకర్‌రామన్ ఈ ఏడాది సెప్టెంబర్ 3వ తేదీన దైవసన్నిధిలోనే అత్యంత దారుణంగా హత్యకు గురయ్యాడు. ఈ శంకర్‌రామన్ 68వ పీఠాధిపతి పరమాచార్య కాలం నుంచీ ఇటీవల వరకూ కంచి మఠంలోనే ముఖ్య బాధ్యతలు నిర్వర్తించిన ఉద్యోగి. మఠం ఆర్థిక విషయాలలో కచ్చితంగా వ్యవహరించాడని పేరుంది. పరమాచార్యకు అత్యంత సన్నిహితుడుగా ఉంటూ వ్యవహారాలన్ని చూశారు. 69వ పీఠాధిపతిగా జయేంద్ర సరస్వతి ఎంపిక విషయం నుండి అన్నింటా జయేంద్ర సరస్వతితో అనేక వివాదాలు, అభిప్రాయభేదాలు నడిచాయి. వాగ్వివాదాలు, లేఖాయణం, కోర్టు నోటీసుల వరకూ సాగాయి. ఆర్థిక వనరులు దార్లు మళ్లించబడుతున్నాయని, శంకరమఠ సంప్రదాయాలకు భిన్నంగా సుఖభోగాలకు -విదేశీయానాలకు మొజుచూపుతున్నారని శంకర్‌రామన్ ఆయనపై అభియోగాలు



మోపాడు. చైనా పర్యటనకై శాస్త్రాల్ని ఉల్లంఘించి సముద్రయానం ఎలా చేస్తారని విమర్శించాడు. ఇలాంటి వెన్నో కారణాలుగా శంకర్‌రామన్ తొలగింపబడటం, కాంచీపురంలోనే వేరే ఆలయ మేనేజరుగా వెళ్ళిపోవటం జరిగింది. ఈ నేపథ్యంలో సెప్టెంబర్ 3వ తేదీ రాత్రి ఓ ఐదుగురు వ్యక్తులు ఆయనను హత్యచేశారు. ఇంత వివరం జరిగాక శంకర్‌రామన్ హత్యచేయబడితే ఎవరైనా వెంటనే ఈ పురాణమంతా ఎత్తుతారు. హత్యకు కారణంగా ఇదంతా ప్రస్తావిస్తారు. వీటికి తోడు జయేంద్ర సరస్వతి వారు వినియోగించే సెల్‌ఫోన్‌లో నమోదయిన కాల్స్ హత్యకై నియమించిన కిరాయివ్యక్తులతో మాట్లాడినవిగా, వారి కిరాయి చెల్లింపు నిమిత్తంగా ఐసిఐసిఐ బ్యాంకు నుండి డ్రా చేసి ఇచ్చిన పది లక్షల కరెన్సీ నోట్ల నెంబర్లు కూడా ఒక సాక్ష్యంగా నిలబడటం ఆ అనుమానాన్ని మరింత బలపరుస్తున్నాయి. ఇందులో నూతన మేనేజరు సుందరేశన్ అయ్యర్, అతని ద్వారా వచ్చిన అప్పు ఎలియాస్ కృష్ణస్వామి, వీరి వెనుక మరో ఐదుగురు ఆగంతకులు సీన్‌లోకి వచ్చారు. చెన్నయ్‌లో జయేంద్ర సరస్వతిని కలిసి మాట్లాడాకే ఓ ఐదుగురు జార్జ్‌టౌన్ మెజిస్ట్రేట్ ముందు లొంగిపోయారు. అసలు ఐదుగురుని ప్రత్యక్ష హంతకులుగా (అనుమానితులుగా) తమిళనాడు పోలీసులు పట్టుకున్నారు. వారిచ్చిన సమాచారంతో శంకరమఠం లోపలి కథాకమామిషూ బయటకొచ్చింది. మఠం నిధులు, వేలకోట్ల రూపాయల ఆర్థిక వ్యవహారాలు, రాజకీయాలతో ప్రత్యక్ష పరోక్ష సంబంధాలు నెరపడం, అన్నిరకాల అత్యంతాధునిక, ఎలక్ట్రానిక్, కంప్యూటర్ తదితర ఐహిక, భౌతిక సౌకర్యాల సుఖలాలసులవ్వడం ఆఖరికి ఒక హత్యానేర ఆరోపణకు గురికావడం ఇత్యాది అంశాలు ఆదిశంకరుడు ప్రవచించిన 'అద్వైతానికే సిగ్గుచేటు' అని ప్రముఖులెందరో అభిప్రాయపడుతున్నారు.

అద్వైతం-ఆచరణ

"అహం బ్రహ్మాస్మి" అని, "బ్రహ్మ సత్యం...జగన్మిథ్యా, జీవో బ్రహ్మైవ నా పరః" అని ఆది శంకరుడు తన అద్వైతాన్ని చెప్పుకున్నారు. అంతా మిథ్య-మిథ్య... భ్రమ-భ్రమ అన్నారు. వేరెవ్వరో భగవంతుడు లేడు నాకు నేనే, మనకు మనమే భగవంతులం అన్నారు.

ఒక తాత్విక చింతనగా ఈ అద్వైతాన్ని ప్రచారం చేయడానికి తన శిష్యబృందాల్ని అరిషడ్వర్గాల్ని విడనాడాలన్నారు. సన్యాసాశ్రమ ధర్మాలను ఆచరించమన్నారు. భిక్షాటన మాత్రమే చేయాలన్నారు. అలౌకిక కార్యాచరణతో మెలగాలని ఆచరణను సూచించారు.

ఆదిశంకరుని బోధనల ప్రకారం చూస్తే నేటి ఈ మఠాలు అందుకు పూర్తి భిన్నంగా ఉన్నాయి. పీఠాలు వేల కోట్ల రూపాయల ఆర్థిక లంపటంలో పీకలలోతు మునిగి ఉన్నాయి. సకల సౌకర్యాలనూ, భోగభాగ్యాలనూ అనుభవిస్తున్నాయి. లౌకికపరమైన వ్యవహారాలను తనకుతానుగా ఇష్టపూర్వకంగా కౌగలించుకుని ఉన్నాయి. ఆదిశంకరుని ప్రవచనాలకు భిన్నంగా ఆర్థిక, అధికార, ఆధిపత్యాలను తూచ తప్పకుండా ఆచరిస్తున్నాయి. అద్వైత సిద్ధాంతానికి సరికొత్త పీఠాధిపతుల కొంగ్రొత్త నిర్వచనాలు ఇలా చెప్పారు మరి!

జయేంద్ర అరెస్టు వరంగా భావించిన పరివారం

అధికారం కోల్పోయిన పరివార శక్తులు తమ చేతినిండా పనికోసం ఎదురుతెన్నులు చూస్తూ ఉన్నాయి. అలాంటి వారు జయేంద్ర సరస్వతి అరెస్టు- ఆయాచిత వరంగా భావించి ఉబలాటపడిపోతున్నారు. ఇన్నాళ్ళూ తమ కంచిస్వామి కనుసన్నల్లో ఉన్న జయలలిత ఇలాంటి చర్య ఎందుకు చేపట్టిందా అని దిగ్భ్రాంతి చెందారు. పరివారపు చేతిపని కోసమై ఇంతటి సంచలనాన్ని సృష్టించిందని కొందరు రాజకీయ రహిత శంకరమఠాభిమానులు అనుకోవడం కూడా మనం వింటున్నాం. సంఘపరివారపు నాయకమ్మన్యులు మాత్రం జయేంద్రసరస్వతి అరెస్టును హిందూ మతంపై దాడిగా, ఒకనాటి సోమనాథ్ దేవాలయంపై జరిగినంతటి దాడిగా పోలికల మీద పోలికలు గుమ్మరిస్తూ రెచ్చగొట్టే ప్రయత్నాలను చేయబూనారు. ఒకానొక భావధార మాత్రమే అయిన అద్వైతాన్ని మొత్తం హిందూత్వంగా చెప్పబోయారు. అద్వైత పీఠాధిపతి అరెస్టును హిందుత్వంపై దాడిగా చెబుతూ హత్యకు గురైన శంకర్‌రామన్ కూడా హిందువేనన్న సంగతి కావాలని, ఉద్దేశ్యపూర్వకంగా మర్చిపోతున్నారు.

మఠాలు, పీఠాలు, బాబాలు, స్వాములు -
ఆధునిక భక్తి పరిశ్రమ

సామాన్యప్రజలు అనేక సమస్యల మధ్య కొట్టుమిట్టాడుతున్నారు. నిత్యజీవిత కష్టాలు తీరే దారి కనబడకపోతే 'దిక్కులేని వారికి దేవుడే దిక్కు' అనుకుని కాసేపు సేదతీరుతారు. అక్కడ మొదలయ్యే ఆత్మిక చింతనను ఆధ్యాత్మిక చింతనగా మార్చుతున్నారు. దానిని సామాన్య ప్రజల బలహీనతగా తీసుకుని ఓ ఆధునిక భక్తి పరిశ్రమలాగా బాబాలు, అమ్మలు వ్యాపార స్థాయిలో వచ్చేశారు. వీరి ఆశ్రమాలకు వచ్చి పడుతున్న ఆస్తులకు ట్రస్టీలు, వారి మధ్య కుమ్ములాటలు, హత్యలు.... ఇక ఆ ఎపిసోడ్‌లు అన్నీ ఇన్నీ అంతేలేదు! పుట్టపర్తి సత్యసాయిబాబా ప్రశాంతి నిలయం హత్యల నిలయంగా, కొందరి రాజకీయనాయకుల మధ్య సయోధ్యారాజీల-పదవుల పందేరాల పంచాయితీల రచ్చబండగా వెలుగుచూసింది. స్థానిక అమ్మల, స్వామీజీల ఆశ్రమాలు భూకబ్జాలు మొదలుకుని అనేక అక్రమాల నిలయాలుగా వార్తలకెక్కాయి. క్రిస్టియన్ చర్చిల, ఇస్లాం వక్ఫ్‌బోర్డుల ఆస్తులు, వాటి వెనుక కూడా వివాదాలు, ఘర్షణలు, రక్తపాతాలు లేకపోలేదు.

"దక్షిణానాయ పీఠం శృంగేరీలో ఉన్నదా...కంచిలో ఉన్నదా?" అనే పుస్తకంలో ఏముందంటే...

-వీరమణి (ద్రవిడ కళగం)

"...four mutts originally founded by Adi Sankarar. The four mutts originally founded by Adi Sankarar are Badrinarth in the north, Sringeri in the South, Puri Jagannatham in the east and Dwaraka in the west.

Such being the truth, these brahmins had entered into conspiracies and stooped low, too low, to show that the Kanchi Sankara mutt was also founded by Adi Sankarar. This naked lie has been exposed by the brahmins themselves and not by us."

(నాలుగు మఠాలను ఆదిశంకరాచార్యులు స్వయంగా స్థాపించారు. అవి ఉత్తరాన బదిరీనాథ్‌లో, దక్షిణాన శృంగేరీలో, తూర్పున పూరీ జగన్నాథం, పశ్చిమాన ద్వారకలోనూ స్థాపించారు. వాస్తవం ఇదైతే, కంచి శంకరమఠాన్ని కూడా ఆదిశంకరాచార్యుడే స్థాపించాడని ఈ బ్రాహ్మణులు అత్యంత హీనంగా ప్రచారం చేశారు. ఇంతటి నగ్నమైన అసత్యాన్ని నేనుకాదు, బ్రాహ్మణులే బయటపెట్టుకున్నారు.)

The 'All India Bagavathbada Shishyas Sabha. Madurai" has published a book, titled "Is the Dhakshinanaya Peetam Sringeri or Kanchi?"

-Fraudulent origin of the KANCHI MUTT, by K. Veeramani.

ఆధారం : modernrationalist.com

ఇది కూడా "గజం మిథ్య-పలాయనం మిథ్య" చేస్తారా?

ఇంతకీ ఈ లౌకిక, భౌతిక సంఘటనాపర్వం కంచిపర్వం చివరకు ఏ రూపం తీసుకోనుందో మనందరం జాగరూకులమై చూడాలి. రాజకీయాలు, మతం కలగలిపి కాషాయం ఈ ఆధ్యాత్మిక సంస్థలను తమవిగా చేసుకోచూస్తున్నాయి. సన్యాస ధర్మాలను వదిలి పీఠాధిపతులూ ఈ మత సంస్థల రాజకీయాలే తమకు శరణ్యమన్నట్లు చూస్తున్నారు. ఇది పొంచి ఉన్న తాజా ప్రమాదంగా నిజమైన అద్వైత సిద్ధాంతానుయాయులతో సహా మనందరం గుర్తించాలి.

మత దురహంకార రాజకీయ దురంధరుల ప్రయోజనాలు తీరాక...

కుహనా మఠాధిపతుల ఆర్థిక, అధికార ఆధిపత్య కోరికలూ తీరాక...

ఎవరికివారు రాజీ సర్దుబాటు వ్యవహారాల పరిపూర్తి చేసుకున్నాక....

"గజం మిథ్య-పలాయనం మిథ్య" టైపులో "కంచి మిథ్య - వేలకోట్ల ఆస్తులు మిథ్య - శంకర్‌రామన్ హత్య మిథ్య - జయేంద్ర అరెస్టు మిథ్య" అంటారేమో. హతోస్మి!!!



ఆత్మహత్య

బింగి సత్యనారాయణ

నా చుట్టూతా చిమ్మ చీకటి. అమావాస్య అవ్వడంతో ఆకాశం నల్లరంగు దట్టంగా పూసినట్టు ఉంది. కీచురాళ్ల రొద చెవులను హోరెత్తిస్తోంది. చలి వణికించేస్తోంది. ఇంటి నుంచి వచ్చే ముందు ఒక రగ్గు తెచ్చుకోవాలన్న ఆలోచన రానందుకు నన్ను నేను తిట్టుకున్నాను " కనీసం స్వెట్టరో... మంకీ క్యాపో తెచ్చుకొనుండాల్సింది. ఐనా.. చనిపోయేవాణ్ణే కదా ! ఇవన్నీ అవసరమా !? చచ్చేదాక నైనా ఉంటే బావుణ్ణు. సుఖంగా చావొచ్చు. అయినా ఈ చల్లగాలికే తట్టుకోలేని బాడీ... అంత పెద్ద బాడీకి తట్టుకొట్టుందా!? ఆఁ... ఆ ట్రైంలో కొన్ని సెకన్లు కళ్లు గట్టిగా మూసుకుంటే సరి ! క్షణాల్లో ప్రాణం గాల్లో కలిసిపోతుంది. ఆ తర్వాత... మనం ఉంటే కదా తెలుసుకోవడానికి " ఎదురుగా చూశాను. పాసింజర్స్ ఆగే రైల్వేస్టేషన్ ఓ వంద గజాల దూరంలో ఉంది. సిటీకి చేరువగానున్న స్టేషనది. మోకాళ్ళు లాగేయడంతో బాసింపట్టు వేసుక్కూర్చొని రేడియం వాచ్ చూసుకున్నాను. సరిగ్గా తొమ్మిది గంటల ఇరవై నిముషాలు. ట్రైన్ రావడానికి ఇంకో పది నిముషాలుంది. ఆ వచ్చేది... సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్. ఆ దూసుకువచ్చే వేగం తాకిడికి, అడ్డంగా నిలబడ్డ నేను ఎంత దూరంలో ఎగిరిపడతానో ! ఎన్ని ముక్కలవుతానో ! చనిపోయాక... నా ఫేస్ మమ్మీడాడీ గుర్తు పట్టేట్టుగా ఉంటుందా ! లేక పచ్చడి పచ్చడి అవుతుందా ! ఏమో...ప్చ్..! ఒకసారి షర్ట్ జేబు తడిమి చూసుకున్నాను. లెటర్... అందులోని మాటలు గుర్తుకొచ్చాయి. " నా చావుకు కారణం ఎవరూ కారు. నాకు నేనుగా ఆత్మహత్య చేసుకుంటున్నాను" అని రాసి చివరన సంతకం కూడా చేశాను. ఇంట్లో వారికి నా విషయం తెలియటానికి ఫోన్ నెంబర్ వెనక వేపు రాశాను. నా బాడీ ఛిద్రమైపోయినా మమ్మీ డాడీ నా రైటింగ్ గుర్తు పడతారు. ఒక వేళ ! ఇది నేను చనిపోయిన తరువాత గాలికి ఎగిరిపోతే...? ఏం పర్లేదు. నాషర్ట్ కాలర్‌పై ఇంటి దగ్గరున్న టైలర్ అడ్రస్ ఉంది. దాని ఆధారంగా పోలీసులు నా మరణ వార్త ఇంటికి చేరవేస్తారు. లేకుంటే... ఎల్లుండి నా ఫొటోతో సహా పేపర్లో వస్తుంది. ఆ ఫొటోలో ఎంత అసహ్యంగా ఉంటానో ! ఈ విషయం కాలేజ్‌లో తెలిస్తే అంతా కలిసి రెండు నిముషాలు నా ఆత్మశాంతి కోసం మౌనం పాటిస్తుండొచ్చు ! నాక్లోజ్ ఫ్రెండ్స్ ఎంత బాధ పడతారో? అలాగే మమ్మీడాడి... బామ్మ! అసలే హార్ట్ పేషెంట్. నా మరణ వార్త వినగానే ఎలా అవుతుందో !? కొంపదీసి తనకు హార్ట్ ఎటాక్ వచ్చి నేను వెళ్ళిన చోటికే రాదు కదా ! డాడీ నిన్న బ్యాంక్‌లో లక్ష రూపాయలు డి.డి. తీసుకురమ్మన్నాడు. అది డ్రాయింగ్ రూంలో టేబుల్ సొరుగులో పెట్టాను. చూసుకుంటాడో లేదో ! డాడీ...! ఎప్పుడూ గంభీరంగా కనబడతాడు. సూటిగా చూడాలంటే చచ్చేంత భయం వేస్తుంది. కాని మమ్మీ చాలా మంచిది. నా గురించి నాకంటే తనకే బాగా తెలుసు. నాకేది కావాలో చూపుల్లోనే పసిగట్టి డాడీ చెవికి చేరవేస్తుంది. కాని డాడీ కసురుకుంటుంటే మాత్రం అడ్డుకోదు. మౌనంగా ఉంటుంది. బహుశా డాడీ అంటే మమ్మీకి గౌరవమో, భయమో తెలియదు. మరో మారు వాచ్ చూసుకున్నాను. ట్రైం నెమ్మదిగా నడుస్తోంది. జోరుగా పెనుగాలులు వీస్తున్నాయి. కాళ్లు ముడుచుకుని కూర్చున్నాను. ట్రైన్ త్వరగా వస్తే బావుణ్ణు. వచ్చిన నా పని ముగించుకుంటే సరి ! రైలు దరిదాపుల్లోకి రాగానే లేచి వెళ్ళి ఎదురుగ్గా నిలబడి కళ్ళు మూసుకోవాలి. నా పిచ్చిగానీ కళ్ళు మూసుకుంటే సరిపోతుందా ! చెవులు పగిలే ఆ శబ్దం వినకుండా ఉండాలంటే చెవులు మూసుకోవాలిగాని! లేచి వెళ్లి ఒక రైలు పట్టాపై చెవిని ఆన్చి చూశాను. ఎలాంటి కంపనల తాలూకు శబ్దాల్లేవు. ఈ రైళ్లు ఎప్పుడూ లేటే. టైంకు వచ్చి చావవు. ఛ... చావడానికి ఇలా కాకుండా వేరే దారి చూసుకొని ఉండాల్సింది. పాయిజన్ ! అమ్మో కొట్టుకుని కొట్టుకొని చావాలి. ఎన్ని సిన్మాల్లో చూడ్లేదు. ఇలా అయితే క్షణాల్లో తెలియకుండానే రెప్పపాటులోనే పోవచ్చు. నేను పోయిన తరువాత మమ్మీ డాడీ... ఆఁ నేను వచ్చి చూసేది ఉందా ! ఇంతలో నా ముఖంపై టార్చ్‌లైట్ ఫోకస్ పడింది. కంకర రాళ్లపై నడుస్తున్న చెప్పుల కిటకిట చప్పుడు నాకు సమీపించసాగింది. కాంతి ఎక్కువ కావడంతో చూడలేక మోచేతులను కళ్లకు అడ్డం పెట్టుకున్నాను.

"ఎవరు ?..." అంది గంభీరంగా నాముందర నిల్చున్న నిలువెత్తు భారీకాయపు కంఠం

"ఆ....." నసిగాను.

"ఇంత రాత్రి వేళ ఇక్కడేం చేస్తున్నావ్ ? పట్టాల నట్స్ విప్పు తున్నావా ? కొంపదీసి టెర్రరిస్ట్‌వా ?" గద్దించిందా స్వరం.

"కాదుసార్.. నేను . టెర్రరిస్ట్‌ని కాను.. " వణికింది నా స్వరం

"మరి ఇంత రాత్రి ఇక్కడేం పని నీకు ?"

వూరికే .... వచ్చాను." తొట్రుపాటుతో ఒళ్లంతా చెమలు పోశాయి.

"వూరికే రావటానికి ఇదేమన్నా పార్కనుకున్నావా ?"

"............. నా వెంట నడు!! ఆదేశించాడు. మెల్లిగా లేచి బిక్కు బిక్కు మంటూ అతణ్ణి అనుసరించాను. కాసేపటికి వెలుతురులో నా ముందు నడుస్తున్న వ్యక్తిని గమనించాను. నెత్తిన తెల్ల టోపీ, తెల్లని డ్రస్ చేతిలో బ్యాటరీ, మరో చేతిలో ఎరుపు, పచ్చ జెండా కర్రలు... అతను మాష్టారని నిర్ధారించుకున్నాను. తిన్నగా ఓ రూంలో నడిచాడు. అనుసరిస్తున్న నా కాళ్లు ఎందుకనో వణికిపోతున్నాయి. చేతిలో ఉన్నవి టేబుల్ మీద పెట్టి, కుర్చీలో కూర్చుని తల మీద టోపిని తీసి పక్కన పెడుతూ నన్ను ఎగాదిగా పరిశీలనగా చూశాడు. అప్పటికే చెమటలతో నా బట్టలు సగం తడిసిపోయాయి.

"ఆఁ ఇప్పుడు చెప్పు. నువ్వు అక్కడేం చేస్తున్నావ్ ! నిజం చెప్పు. లేకుంటే పోలీసులకు ఫోన్ చేయాల్సి వస్తుంది. వారే నీతో నిజం చెప్పిస్తారు." అన్నాడు బెదిరింపుగా.

"నిజంసార్.. వూరికే.. వచ్చాను.." అన్నాను మొహానికి పట్టిన చెమటల్ని చేత్తోతుడుచుకొంటూ.

సిన్మా కథలు చెప్పొద్దమ్మా. నువ్వు ఎవరు? నిన్ను ఎవరు ఇక్కడికి పంపారు. అస్సలేం పనిమీదొచ్చావు.!?"

"నా పేరు వెంకటేశ్.. నేను ఇంటర్ చదివాను సార్. ఈ మధ్యనే ఎంసెట్ ఎగ్జామ్ కూడా రాశాను.. నేను మీరనుకున్నట్టు ఎవర్నీకాను..." అన్నాను కాస్త దు:ఖం కలబోసిన కంపితస్వరంతో. నాకు తెలియకుండానే ఏడ్పు

తన్నుకొస్తోంది.

"మరి స్టూడెంట్‌వైతే ఇక్కడేం టీ ఇంతరాత్రి? ఇది రైల్వేస్టేషన్. కోచింగ్ సెంటర్ కాదు కదా! నీ వాలకం చూస్తుంటే నాకేదో అనుమానం వేస్తోంది. నీ మాటలు అబద్ధాలుగా తోస్తున్నాయి" అంటూ లేచి వచ్చి నా జేబులు వెతికాడు. నేను రాసుకున్న లెటర్ దొరికింది. మడతవిప్పి చదువుతూ మధ్య మధ్యలో నన్ను గమనిస్తూ పూర్తిగా చదివి టెబుల్‌పై పెట్టాడు. దీర్ఘంగా నిట్టూర్చి "ఊం ఇప్పుడు ర్థమైంది. నువ్వు చావడానికొచ్చావన్నమాట. అవునా?"

"......" ఏంచెప్పాలో తెలియక తలదించుకున్నాను."

"ఎందుకు చావాలనుకుంటున్నావు. అసలు ఎవరు బాబూ నువ్వు" ఆయన కంఠంలో అప్పటిదాకా ఉన్న కరుకుతనంపోయి అప్యాయం ధ్వనించింది. మళ్లీ కాసేపు మౌనం వహించాను. "చెప్పుబాబూ! నేను నీ అంకుల్‌లాంటివాణ్ణి. లేకపోతే ఓ ఫ్రెండనుకో!" అంటూ ప్రేమగా నా భుజంపై చేయివేశాడు. నా కళ్లలో నీళ్లు నిండుకున్నాయి. దించుకున్న నా తలని పైకెత్తాడు. "ఏంటిబాబు ఏడుస్తున్నావా!" అంటూ కన్నీళ్లని తుడిచాడు. మళ్లీ తనే, "అన్నట్టు! భోంచేశావా!?" అన్నాడు నా కళ్లలోకి చూస్తూ. కాసేపు ఆలోచించి చేశానన్నట్టుగా తల ఆడించాను.

"ఎప్పుడు!"

"ప్రొద్దు..న..." అన్నా రక్కున.

"అది నీ మొహమే చెబుతోంది. వెళ్లి అక్కడున్న కొళాయిదగ్గర చేతులుకడుక్కొనిరా. కలిసి భోంచేద్దాం." అన్నాడు కొళాయి వైపుచూపిస్తూ. మెల్లిగా వెళ్లి వచ్చాను. తన టిఫిన్ క్యారియర్ విప్పి ఒకే ప్లేట్లో రెడీగా ఉంచాడు.

"సార్! మరిమీకు..."

"నువ్వు తినుబాబు. నేను తర్వాత తింటాను" అంటున్న మాట పూర్తవ్వకుండానే నకనకలాడే కడుపుతో ఉన్న నేను ఆబగా లాగి చేశాను. ఆయన దగ్గరుండి కొసరి కొసరి వడ్డించసాగేడు. భోజనం ముగిసింది. టెబుల్‌మీద కూర్చుంటూ. కుర్చీలో ఉన్న నావైపు సూటిగా చూస్తూ, "ఆం ఇప్పుడు చెప్పు నీ స్టోరీ. అసలెందుకు చావాలనుకుంటున్నావో!"

"అంకుల్..!" తెలియకుండానే అనేశాను. "అంకుల్.. మొన్నీమధ్యే ఎంసెట్ ఎగ్జామ్ రాశాను. రేపు రిజల్ట్స్ వస్తాయి. అందులో ర్యాంకు రాదేమోనని అనుమానంగా ఉంది."

"అందుకని ర్యాంకు రాకపోతే చావాలా!? "ఆశ్చర్యంగా అడిగాడు.

"మీకు మా ఇంట్లో విషయం తెలియదండీ. ర్యాంక్ వస్తుందని పూర్తి నమ్మకంతో ఉన్నారు. మా నాన్న ఇప్పటికే తన ఫ్రెండ్సందరికీ నేను ర్యాంక్ కొడతానని గర్వంగా చెప్పుకున్నాడు. చాలా ఖర్చు పెట్టి పేరున్న కోచింగ్ సెంటర్లో చేర్పించారు. ప్రతిరోజూ పదేపదే గుర్తుచేసేవాడు. బాగా చదవాలి, ర్యాంక్ తెచ్చుకోవాలనేవాడు. డాడీ అలా అంటుంటే స్టడీ మీదున్న ధ్యాస, ఉత్సాహం పోయి భయం పట్టుకొంది. ఈ రోజూ మాణింగ్ ఓ ఫ్రెండ్‌తో అంటూంటే విన్నాను. ర్యాంక్ రాకపోతే బతకనిస్తానా! చావా గొడ్తానన్నాడు. అందుకే రిజల్ట్స్ రాకముందే చావాలనుకున్నాను."

"చనిపోయాక ఏంచేస్తావు?" "......"

"మరి చనిపోయాక మీ అమ్మానాన్నల పరిస్థితి."

"...."

నా భుజాలు పొదివి పట్టుకొని "చూడు వెంకటేశ్! ఈ సృష్టిలో అన్నీ కొనగలిగినమనిషి. ఒక్క ప్రాణాన్ని కొనలేడు. అలాంటి ప్రాణాన్ని నిలుపుకొవడంకోసం ఎంతో డబ్బు ఖర్చు పెడతాడు. అలాంటి విలువైన ప్రాణాన్ని చేజేతులా తీసుకోవడం చాలా తప్పుకదూ! ఈ జీవితం చాలా అమూల్యమైనది. దీన్ని వాడుకోవాలి. ఏదైనా గెల్చుకోవాలి. పొగొట్టుకున్నవి సాధించుకోవాలి. నీలా నిరాశా నిస్పృహలు దరి చేరితే ఆ జీవితాన్ని కాల్చేస్తాయి. ఓటమి గెలుపులు, జయాపజయాలు మానవులకు సహజం. ఇవి లేకుంటే జీవితంలో ఎక్కడున్నవాడు అక్కడే ఉంటాడు. ఓటమి, అపజయం పాలయినవారు, తిరిగి గెలవాలనుకునే పట్టుదల ఆ ముందుకన్నా ఇంకా వందరెట్లు బలపడుతుంది. ఓడిపోవడమనేది విజయానికి తొలిమెట్టు. ఇద్దరు ఫైనల్స్‌లో ఆడేటప్పుడు వారిలో ఎవరో ఒకరు ఓడిపోక తప్పదు. అంత మాత్రాన ఓడిపోయిన వారు ఆత్మస్థయిర్యం కోల్పోక, తిరిగి గెలుపుకోసం సన్నద్ధం అవుతుంటారు. ఓటమి చవిచూసినవారు నీలా ఆత్మహత్య చేసుకుంటే, ఈ లోకంలో ఎవ్వరూ మిగలరు. ప్రతి సమస్యకు చావే పరిష్కారం కాదు. ఐనా నీలాంటి చదువుకున్న, జ్ఞానం తెలిసిన వ్యక్తి ఆత్మహత్య చేసుకోవడం సిగ్గుపడాల్సిన విషయం. ఆత్మహత్య మహాపాపం రా అని పెద్దోళ్ళు అంటుంటారు. విన్లేదా! కోర్టుల్లో శిక్షలుకూడ ఉన్నాయి. సమస్యను మేథస్సుతో సమర్థవంతంగా ఎదుర్కోవడమే తెలివైన వాడి లక్షణం. మతిలేని వాడిలా ధైర్యం కోల్పోయి ఇలా దిగజారడం ఏం బాగాలేదు. నువ్వు ర్యాంక్ వచ్చిందో రాలేదో తెలుసుకోకముందే ఈ నిర్ణయం తీసుకోవడం వల్ల నీ సమస్య పరిష్కారమవుతుందాచెప్పు! నీ మరణంతో మీ ఇంట్లోని వారు ఎలా స్పందిస్తారో తెలియదు. వాళ్లు మానసిక క్షోభకు గురవుతారు. అదీ... నీ కారణంగానే. ఎంసెట్ ర్యాంక్ రాకపోతే, మళ్లీ ప్రిపేరు కావచ్చు. కాని ఈ జీవితం పోతే మళ్లీరాదు. కాస్త ఆలోచించు వెంకటేశ్!"

నేను ఆలోచనలో పడ్డాను. ఆయనే "చూడు వెంకటేశ్! నా మాటల్లో నీకు నిజం ఉందనిపిస్తే వెర్రిమొర్రి ఆలోచనలు కట్టిపెట్టి హాయిగా ఇంటికెళ్లి నిద్రపోతావు." ఏ మంటావు అన్నట్టుగా నా సమాధానం కోసం ఎదురు చూస్తున్నాడు. మెల్లిగా లేచి నిల్చుని, "గుడ్‌నైటంకుల్! సరాసరి ఇంటికేవెళ్తా!" అంటూ బైటికి నడిచాను. తను కూడ నాతోపాటు వచ్చాడు.

"ఇక్కడికి ఏప్పుడైనా రావచ్చు. కాని సుసైడ్ చేసుకోవాలన్న ఆలోచనతో మాత్రం కాదు. ఓ అంకుల్ ఉన్నాడనిరా!'' అన్నాడు సంతోషంగా గాల్లో చెయ్యియూపుతూ. ఆయన కళ్లలో ఆనందం తొణికిసలాడింది. నా మనస్సు మార్చినందుకుకాబోలు. ఇంతలో ఫోన్ మ్రోగడంతో తన రూంవైపు నడిచాడు.

రాత్రి 11 గంటలు. నేను ఇంటికి చేరుకునేసరికి మమ్మీ, బామ్మ గొంతులు ఏడుస్తూ వినబడ్డాయి. కాసేపటి తరువాత డాడీమీద విరుచుకుపడ్డాయి.

"ఒరేయ్! వాడికి ర్యాంక్ ర్యాంక్ అని రోజూ జోరీగలాగా సొద పెడితివి. వాడికి ర్యాంక్ వస్తుందో రాదోనని భయం పట్టుకుంది. ఎలాగూ అది రాకుంటే నువ్వు వూర్కోవని తెలుసు. అందుకే ఆ అయోమయ పరిస్థితులలో ఏదైనా..." అంటూ బావురుమంది బామ్మ.

"ఔనండీ! మీరలా పదేపదే అనకుండా ఉండాల్సింది. అందుకే ఏనాడూ ఇంతరాత్రి వరకు బయటికెళ్లని వాడు ఇంతరాత్రి గడుస్తున్నా రాలేదంటే నా మనసు ఏదో కీడుశంకిస్తోందండీ. కొంపదీసి వాడికేమయినా అయితే నా తల్లిగుండె తట్టుకోలేందండీ."

"కాసేపు మీరు వూర్కోండి. ఇప్పటికే సగం వణికిచస్తున్నా. ఐనా వాడంటే నాకు మాత్రం ప్రేమలేదా! వాడ్ని ఓ డాక్టరుగా చూడాలనుకున్నాను. అదికూడా తప్పేనా! ఆ ఆశే వాడిమీదఅలా ఒత్తిడి చేయించింది. కాని మీరు నన్ను శాడిస్ట్‌లా భావిస్తున్నారు. నాలోని తండ్రి మనసులోకి తొంగిచూస్తే మీకు తెలిసేది."

కాసేపు వారందరి మధ్య మౌనం. "కాని.. వాడికేమన్నా అయితే మీ కన్న ముందుగా నేను తట్టుకోగలనా!" అంది డాడీ గొంతు గద్గద స్వరంతో.

బైటనుండి వింటున్న నేను ఒక్కసారిగా నివ్వెరపోయాను. మా డాడీలో ఇంత మంచి మనసుందా! ప్రతిరోజూ నామీద ప్రదర్శించేది మేకపోతు గాంభీర్యమేనా! మరి మమ్మీ, బామ్మ.. నేను కొన్ని గంటలు లేకపోతేనే ఇంతలా విలవిల లాడిపోతున్నారు. ఇక జీవితాంతం లేడని, రాడని తెలిస్తే ఎలా అయిపోతారో!? ఆలోచిస్తేనే భయంకరంగా ఉంది. మెల్లగా నడుచుకుంటూ వెళ్లి, గేటు తీస్తున్న చప్పుడు కావడంతో అందరి చూపులు నామీద పడ్డాయి. మమ్మీ చీర చెంగుతో కళ్లు తుడుచుకుని, గబగబా పరుగున వచ్చి, "ఎక్కడికెళ్లావురా ఇప్పటిదాక." అంది కంగారుగా. "ఎక్కడికీ వెళ్లలేదు." ముక్తసరిగా సమాధానమిచ్చాను. డాడీ తన బాధనంతా ఏ మూలోదాచుకొని గాంభీర్యంగా "కంగారుపడి మీ ఫ్రెండ్స్ కందరికీ ఫోన్ చేశాను తెలుసా! నీకు రానురాను భయభక్తుల్లేకుండా పోతున్నాయి. ఎక్కడ తగలడ్డావో ఓ ముక్క ఫోన్‌చేసి చెప్పొచ్చుగా!" అన్నాడు మందలింపుగా. ఆ మాటలకు ఒకప్పుడు భయం కలిగేది. కాని ఇప్పుడా భావన కలగక కాసింత నవ్వు తెప్పించింది. ఇంట్లోకి వెళ్లి పడుకుందామనేసరికి మమ్మీ అన్నం తినమని ఒకటే బతిమిలాడింది. కాదనలేక ఓ రెండు ముద్దలు లాగించి, పదునెక్కిన మనస్సుతో, సేద తీరిన హృదయంతో ఆదమరచి గాఢంగా నిద్రపోయాను. తెల్లారింది. ఇంట్లోఅంతా హడావుడి. నేను 8 గం॥లు దాటిన తరువాత గాని నిద్ర లేవలేదు. డాడీ మమ్మీ, సోఫాకు అతుక్కుపోయి, ఫ్రెండ్స్ బంధువుల ఫోన్‌కాల్స్ రిసీవ్ చేసుకోవటంలో మునిగిపోయారు. వారి మొహాలు ఆనందంతో వెలిగిపోతున్నాయి. కారణం నాకు మూడంకెల స్థానంలో ర్యాంక్ వచ్చినందుకు. ఆ విషయం పేపర్లో చూసినవాళ్లు ఫోన్ చేయనారంభించారు. మెల్లగా వారి దగ్గరగా వెళ్లాను. "ఒరేయ్! నీకు ర్యాంక్ వచ్చిందిరా!" అన్నాడు కూర్చున్న చోటునుండి గభాల్న లేచివచ్చి నాభుజాలుపట్టుకొని డాడీ. ఇది నమ్మశక్యంగా అనిపించలేదు. కలా! నిజమా! గిల్లి చూసుకుంటే నిజమేననిపించింది. మళ్లీ తనే, "త్వరగా రెడీ అయ్యి, మీ మాష్టార్లందరికీ కలిసి థ్యాంక్స్ చెప్పిరా! వెళ్లు" అంటూండగానే "ఏవండీ! మీకేఫోన్" మమ్మీ అనగానే అటువేపు వెళ్లాడు. నేను బాత్‌రూంలోకి దూరాను.

త్వరగా రెడీ అయ్యి బెడ్ మీద కూర్చొని ఆలోచనలో పడ్డాను.

నిన్న రాత్రి నేను చనిపోయి ఉంటే ఎలా ఉండేది ఇంట్లోని వాతావరణం.

ఈరోజు ఇంత ఆనందంగా ఉండేవాణ్ణా! మమ్మీ డాడీ కళ్లలో ఆ ఆనందం చూసేవాడినా! మా కాలేజ్, కోచింగ్ సెంటర్, ఫ్రెండ్స్, బంధువుల అభినందనలు అందుకునేవాడినా! నిన్న నేను ఎంత పెద్ద తప్పు చేయబోయాను. స్టేషన్ మాష్టారంకుల్ రాకుంటే, అతను ఏమీ చెప్పకుంటే నిన్న నా ప్రాణాలు పోయిండేవి. నా విలువైన జీవితం అర్థం లేకుండాపోయేది. కేవలం ఫెయిల్ అవుతానన్న ఇన్ఫీరియారిటీ కాంప్లెక్స్‌తో చచ్చిపోదామనుకున్న నా ఆలోచన! కేవలం ఆవేశంలో మతి లేకుండా తీసుకున్న నిర్ణయం. ఔను! చచ్చి సాధించేది ఏమీలేదు. బ్రతికి సాధించాలి. ఇలా ఇవాళ ఆలోచిస్తున్నానంటే కారణం. గార్డంకుల్! నిజంగా ఆయనే నాకు గైడ్, గాడ్ ఫాదర్. పుస్తక పాఠాలకన్నా, జీవిత పాఠాలు చాల చక్కగా చెప్పారు. ఔను మొదటగా ఆయనకే నేను థాంక్స్ చెప్పాలనుకుంటూ బయలుదేరాను. ✤

పిల్లలకు ఆటలొద్దా....?!

డాక్టర్ ముదిగంటి సుజాతారెడ్డి

లలిత, విజ్జీ కలిసి వచ్చారు. ఈ రోజు సెలవు దినం.

"ఇద్దరూ ఇట్లా కలిసి వచ్చారేంటి!" అడిగాన్నేను.

"అబ్బ! ఇద్దరం వచ్చామని సంతోషించి అతిధి మర్యాదలు చేయకుండా ఈ పోలీసు ప్రశ్నలేమిటి?" అంది లలిత.

"అది కాదే సెలవు రోజు కదా! భర్త, పిల్లలతో పిండి వంటలతోనో, హోటల్‌కు పోయో గడపక ఇట్లా తీరికగా వచ్చారేంటి అని అడిగానంతే" అన్నాన్నేను చిరునవ్వుతో.

అదా! ఇద్దరం ఇంట్లో క్రికెట్ అభిమానులతో బోర్ అయ్యాం. ఇట్లా బయలుదేరాం" అంది లలిత.

"సుశీలా! ఇంట్లో అందరూ చేరితే టీవీలో క్రికెట్ చూడటం. కాస్త టీవీ అటుయిటు ఛానెళ్ళు మార్చనియ్యరు పిల్లలు. వాళ్ళతో ఆయనా చేరుతాడు. ఇక నాలుగు రోజుల నుంచి క్రికెట్ మ్యాచ్ చూసి చూసి విసిగిపోయి నేను లల్లి దగ్గరికెళ్ళాను. అట్నుంచి ఇద్దరం ఇటు వచ్చాం" అంది విజ్జి.

"మంచి పని చేశారు! చెప్పండి చాయ్‌నా, కాఫీనా?" – అడిగాను.

"ఇప్పుడేమొద్దు కూర్చో సుశ్శీ!" అంది లలిత.

"అయినా ఈ మధ్య మనవాళ్ళు క్రికెట్ ఏం బాగా ఆడటం లేదే అయినా ఇరవై నాలుగ్గంటలూ క్రికెట్టే! నిజంగానే బోర్ కొడ్తుంది! మొహం మొత్తేస్తుంది!" అన్నాన్నేను.

"అయినా అన్ని ఆటలకూ ఆదరణ వుండాలి. ఒక్క క్రికెట్ మీదనే ఎందుకింత అభిమానం, ఆదరణ!" అంది విజ్జీ.

"అయినా స్కూళ్ళల్లో, కాలేజీల్లో పిల్లలకు అన్ని ఆటల మీద ఆసక్తి కలిగేట్లు చేయాలి. అప్పుడు ఎవరి కిష్టమున్న ఆట వాళ్ళు ఆడతారు. రన్నింగ్ వంటి స్పోర్ట్స్‌కు, ఫుట్‌బాల్, హాకీ వంటి ఆటలకు, స్విమ్మింగ్‌కూ అన్ని రకాల ఆటలకు ఆదరణ వుండాలి. పిల్లల్ని స్కూళ్ళల్లో వున్నప్పట్నుంచే ఆటలు ఆడేందుకు, వాటిల్లో ఆసక్తి పెంచుకునేందుకు ప్రోత్సాహం ఇయ్యాలి. వాళ్ళ నైపుణ్యం, ప్రతిభలను బట్టి ప్రోత్సాహం ఇస్తూ వసతులు కల్పించాలి. అప్పుడుగాని ఏమన్నా క్రీడాభిమానం పెరుగుతుంది. ఏదో గేమ్సో, ఒలింపిక్సో వచ్చినప్పుడు ఆటల్లో మనం వెనకబడి వున్నామని అనుకోవటం, మళ్ళా మరచిపోవటం! అంతేగాని ప్రతిభను కనిపెట్టి ప్రోత్సాహమివ్వటం లేదు" అన్నాన్నేను.

"అసలు స్కూళ్ళల్లో ఆటలకు ఎక్కడ ప్రోత్సాహం వుంది! నేను మొన్న బస్సులో వస్తున్నాను. అటు ఇటు కళ్ళెత్తి చూస్తే రెండో అంతస్తులోనో, మూడో అంతస్తులోనో స్కూళ్ళు కన్పించాయి. అట్లా మేడల మీద స్కూళ్ళను నడుపుతున్నారు. క్రీడామైదానం ఏంటీ, ఆఖరికి పిల్లలందరూ ఒక్కచోట చేరి ప్రార్థనో, మీటింగో పెట్టుకోటానికెక్కూడా జాగా లేదు" అంది లలిత ఆశ్చర్యపోతూ.

"అసలు అటువంటి స్కూళ్ళు పెట్టుకోడానికి అనుమతి ఎట్లా ఇస్తారో అర్థం కాదు. స్కూలు అంటే పిల్లలు ఆడుకోటానికి మంచి విశాలమైన ఆటస్థలం వుండాలి. ఆటలకు తగిన సమయం టైమ్‌టేబుల్లో వుండాలి! అవేవి లేకుండానే స్కూళ్ళు నడుస్తున్నాయి!" విజ్జీ పరిస్థితిని తలచుకొని చిరుకోపం ప్రకటించింది.

"నిజమేనే! స్కూళ్ళలో ఆటలకు కావల్సినంత ప్రోత్సాహం ఆదరణ వుండటం లేదు. ఏమన్నా అంటే చదువు! చదువు! పరీక్షలు! పరీక్షలు! బడి అంటే అంతే అన్నట్లుగా నడిచిపోతున్నాయి. కిలోల కొద్దీ బరువులతో పుస్తకాల సంచులు! గూని వచ్చేటట్లుగా వుంది. అట్లా బరువులతో అలసిపోయి బడులకు చేరితే అక్కడ పాఠాలు పరీక్షలు తప్ప ఆటలకు తగిన ప్రోత్సాహమే లేదు. ఇక ఆటల్లో గెలవమంటే ఏం గెలుస్తారు మనవాళ్ళు" అన్నాన్నేను.

"స్కూళ్ళల్లో ఆట మైదానమే వుండటం లేదాయె! ఇక ఆటలేం ఆడతారు పిల్లలు. మాన్యువల్ డే అని ఏ ప్రైవేటు హాల్‌లోనో, ఫంక్షన్ హాల్‌లోనో కిరాయికి తీసుకొని ఏడాదికోసారి పెద్ద ప్రోగ్రామ్ పెడ్తారంతే. కాని రోజూ ఆటలనేవి ఏం వుండవు" అంది విజ్జి.

"ఇక పిల్లలు ఇంటర్‌లోకి వచ్చారంటే కాలేజీలు బందెలదొడ్డి లాగా వుంటున్నాయి. జూనియర్ కాలేజీల్లో పిల్లల్ని క్లాసురూమ్‌ల్లోకి పొద్దున పంపించి మళ్ళా సాయంత్రమే విడవటం! రోజంతా పాఠాలు! పాఠాలు! పరీక్షలు! అంతే ఇంటర్ అంటే పెద్ద హడల్ అయిపోయింది అందరికీ!" నవ్వింది లలిత.

"నిజమే లల్లీ! పిల్లలు ఇంటర్‌లోకి వచ్చారంటే ఖాళీ సమయాలు ఆటలు అంతా మర్చిపోవాల్సిందే! ఊపిరి తీసు కోవటానికి తీరిక లేకుండా చదువులు! ఇక ఆటలనేవాటిని ఆ రెండేండ్లు మరచిపోవాల్సిందే! అట్లా వున్నాయి మన చదువులు!" అన్నాన్నేను.

"మేం చిన్నప్పుడైతే సాయంత్రాలు ఆడుకునే వాళ్ళం. ఇప్పుడు పిల్లల్లో ఆ అలవాటే కన్పించటం లేదు. అలసిపోయి స్కూళ్ళ నుంచి ఇండ్లకు చేరుతారు. రాగానే హోంవర్కుల పర్వం, హోంవర్కులన్నీ అయిపోయినంక కొంచెంసేపు టీవీ చూడటానికి అనుమతిస్తారు తల్లిదండ్రులు. తర్వాత భోజనం, నిద్ర. మళ్ళా పొద్దున్నే లేచి స్కూలుకు రెడీ కావటం... ఎప్పుడైనా సెలవులు వస్తే టీవీలో క్రికెట్ మ్యాచ్‌లు. ఇక పిల్లలకు తీరిక ఎక్కడ ? ఆడుకోవటానికి టైమ్ ఎక్కడ? అట్లా చదివే మెషీన్ల లాగా తయార వుతున్నారు పిల్లలు. అంతేగాని మెదడుకు కాస్త ఆక్సిజన్ దొరికే అవకాశమే లేదు. స్కూళ్ళల్లో పిల్లల్లో క్రీడాభిమానాన్ని కలిగించే అవకాశాలు, ఆదరణలు పెరగాలి! అప్పుడే ఆరోగ్యకరమైన వాతావరణం ఏర్పడుతుంది!" అన్నాన్నేను లలిత, విజ్జిలకు టీ కప్పులు అందిస్తూ. ✤



పుప్పాల కృష్ణమూర్తి

కన్న ప్రేమ - పెంచిన ప్రేమ

రాజు వీరవర్మ భార్య దేవసేన. వారికి పెళ్లయిన ఏడాదికే ఒక పాప కలిగింది. కాని రాణి దగ్గర పాలు లేకపోవడంతో బిడ్డకు బాగా ఇబ్బంది అయ్యింది. అదృష్టవశాత్తు అంతఃపురంలో పని చేసే రేవతి అనే దాసి అదే రోజు మగబిడ్డను ప్రసవించింది. రాణిగారి కోరిక మేరకు దాసి రోజూ అంతఃపురంలోని పాపకు పాలిచ్చిన పిదపే తన ఇంటికెళ్లి బిడ్డకు పాలిచ్చేది. దీనితో రాణి కూతురు పుష్టిగా పెరగసాగింది. ఆమె స్వంత బిడ్డ పీలగా తయారయ్యాడు. బాబుకు మూడు నెలల వయసులో ఆరోగ్యం దెబ్బతింది. వైద్యం చేయించినా బిడ్డ దక్కలేదు. "బిడ్డకు సరిపడా పాలు అందకనే బలహీనంగా తయారై జబ్బు వడ్డాడు. నేనెంత ప్రయత్నించినా బ్రతకలేదు" అని చెప్పాడు వైద్యుడు. "రాజుగారి బిడ్డకు పాలు సరిపోకుంటే మాట వస్తుందనే భయంతో ఎక్కువ భాగం రాజకుమార్తెకే పట్టాను. మా వాడికి కాని, ఆ పాపకు కాని పోతపాలు పడలేదు. నా పిల్లవాడు పాలు సరిపోక ఏడుస్తుంటే నిస్సహాయంగా చూస్తూ వుండిపోవాల్సి వచ్చింది" అన్నది కన్నీరు కారుస్తూ.



"సరే. జరిగిపోయిన దానికి విచారించి ఫలితం లేదు. ఇక పూర్తిగా పాలు రాచబిడ్డకే ఇచ్చి, నీ కూతురిలాగే పెంచు" అని వెళ్లిపోయాడు వైద్యుడు. అప్పటి నుండి రేవతి రాకుమారిని తన స్వంత బిడ్డ మాదిరిగానే పెంచసాగింది. రాకుమారికి 'ధన్యత' అని పేరు పెట్టుకున్నారు.

దేవసేనకు రాజ్య వ్యవహారాల పట్ల ఆసక్తి ఎక్కువ. దీనితో 'ధన్యత' పెంపకం బాధ్యతను పూర్తిగా రేవతికే అప్పగించింది. ఆమె రాకుమార్తెను తన స్వంత బిడ్డకంటే ఎక్కువగా చూసుకుంటూ పెంచసాగింది. దాంతో పాప పుష్టిగా, ఆరోగ్యంగా తయారయ్యింది. ఆ పాప ఎప్పుడూ రేవతినే అంటిపెట్టుకుని వుంటూ 'అమ్మా' అని పిలుస్తూ, రాత్రివేళ ఆమె పక్కలోనే నిద్రపోయేది. ఐదేళ్లదాకా మహారాణికి మళ్లీ సంతానం కలుగలేదు. దీనితో అందరూ పాపను అపురూపంగా చూసేవారు.

మహారాణి ఒకనాడు తోటలో పాపతో కలిసి విహరిస్తోంది. అప్పుడు పాము కరవడంతో ధన్యత మరణించింది. రాజ్యమంతా శోకసముద్రంలో మునిగిపోయింది. రేవతి బాధ వర్ణనాతీతం. కొద్దిరోజుల్లోనే రాజు, రాణి రాజ్య వ్యవహారాల్లో పడి బాధను మరిచిపోయారు. కాని రేవతి మాత్రం బిడ్డను మరచిపోలేకపోయింది. ఏ పని చేస్తున్నా, ధన్యత చేష్టలే గుర్తుకొచ్చి, విలపించేది. దిగులుతో చిక్కి శల్యమైంది. రాణి, తోటి పరిచారికలు ఎంతో చెప్పి చూశారు. కాని మామూలు మనిషి కాలేకపోయింది. పాప స్మృతులు వెంటాడుతుండగా అక్కడ వుండలేక గ్రామాల మీద పడి తిరగసాగింది. తిండి, బట్ట శుభ్రత పట్టించుకోకుండా ధన్యతను కలవరిస్తూ పిచ్చిదానిలా తయారైంది.

చాలా ఏళ్లు గడిచాయి. ఒకనాడు రాజు మంత్రితో కలిసి మారువేషంలో ప్రజల కష్టసుఖాలు తెలుసుకుంటూ రాజ్యంలో తిరుగుతున్నాడు. ఒకచోట వర్షం రావడంతో పక్కనే వున్న సత్రంలోకి వెళ్లారు. "ధన్యా.. నా ధన్యా... ఎప్పుడొస్తావమ్మా ఈ అమ్మను చూడ్డానికి?" అనే మాటలు వినిపించి అటు వైపు చూశారు. ఓ మూల పిచ్చిదానిలా వున్న స్త్రీ కనిపించింది. రాజు ఆమె దగ్గరకెళ్లి పరీక్షగా చూశాడు. ఆమె దాసి రేవతి. రాజు ఆశ్చర్యపోయాడు. మంత్రికి ఆమె వృత్తాంతమంతా చెప్పి "చూశారా పెంచిన ప్రేమ ఎంత గొప్పదో. మాకు పిల్లలు కలగడంతో ధన్యతను మరిచేపోయాం. కాని పరాయి బిడ్డయినా, తను పెంచడంతో మర్చిపోలేక, ఈ స్థితికొచ్చింది" అన్నాడు.

"మహారాజా! మీ నలుగురు పిల్లల్లో చిన్న పాప గౌతమి, అచ్చం ధన్యతలాగే వుంటుంది. ఆ పాపను చూస్తే ఈమె మామూలు మనిషి అయ్యే అవకాశం లేకపోలేదు" అన్నాడు మంత్రి.

"మంచి ఆలోచన" అని వెంటనే రేవతిని, అంతఃపురానికి చేర్చమన్నాడు. దాసీలు ఆమెకు శుభ్రంగా తలంటి, కొత్తబట్టలు కట్టించారు. అప్పుడు ఏడేళ్ల గౌతమిని ఆమె ముందుకు పంపారు. పాపను చూసి ఒక్కసారిగా సంభ్రమానికి లోనైంది. పాపను అమాంతం హృదయానికి హత్తుకుని "వచ్చావా తల్లీ! నువ్వు చనిపోలేదంటే వీళ్లు వినలేదమ్మా. నువ్వెప్పటికైనా వస్తావనుకున్నాను. అలాగే వచ్చావు" అంది ముద్దులతో ముంచేస్తూ రేవతి.

వైద్యం చేయించడంతో రేవతి క్రమేపీ మామూలు మనిషైంది. 'ధన్యత'ను గౌతమిలో చూసుకుంటూ సంతోషంగా రోజులు గడిపేసింది.





వి'చిత్రం'



హేయ్! ఇక్కడ ఓ జాలరి వున్నాడు. ఈయన విదేశీ జాలరిలెండి. అందుకే కోటు వేసుకుని టోపీ పెట్టుకున్నాడు. ఓసారి ఈయన రెండంటే రెండే చేపలను పట్టాడు. కానీ వాటిలో ఏది పెద్దదో ఎంతసేపు చూసినా ఆయనకు తెలీలేదు. ఇక లాభం లేదనుకుని వాళ్లనీ వీళ్లనీ అడగసాగాడు. మరి మీరు చెప్పగలరా? ప్రయత్నించి చూడండి. జవాబు కావాలంటే కింద చూడండి.

జవాబు

చిన్నారులూ! ఏంటి ఏ చేవ పెద్దదో కనిపెట్టేశారా? అవునా! మరి చెప్పండి చెప్పండి. ఏంటీ? కింద వున్న చేప పెద్దదా? నిజ్జంగా అదేనా? అర్రే... నేను ఈ ప్రశ్న అడిగేసరికి మళ్లీ ఆలోచనలో పడ్డట్టున్నారే! ఏంటి పై చేప పెద్దదా! ఇలా మాటి మాటికీ సమాధానం మారిస్తే ఎలా? ఏదో ఒకటే చెప్పాలి. మీ వల్ల కాదా! అసలు విషయం ఏంటంటే.. ఈ రెండూ ఒకేసైజులో వున్నాయి. కావాలంటే స్కేలుతో కొలిచి తెలుసుకోవచ్చు. కానీ మీకు ఆశ్రమ లేకుండా మేం ముందే ఆ పని చేసేశాం.

కాగితపు పువ్వు కావాలా!



చిన్నారులూ.. కేవలం మీకోసమే పేపర్ బొమ్మలు వారం వారం ఇస్తున్నాం. మరి మీరు చేస్తున్నారా? ... సరే. మీకు ఈ వారం పేపర్ ఫ్లవర్ చేయడం ఎలాగో చెప్దామనుకుంటున్నాం. ఈ కాగితపు పువ్వు చాలా అందంగా వుంటుందర్రా. అయినా తినబోతూ రుచులెందుకన్నట్టు... పేపర్ పువ్వు తయూరుచెయ్యడం తెలుసుకోబోతూ ఇవన్నీ ఎందుకులే. మరి మొదలెట్టేస్తున్నాం.

కావలసిన వస్తువులు: టిష్యూ పేపర్లు, కత్తెర, దారం, గమ్.

ఎలా చెయ్యాలంటే: ముందు టిష్యూ పేపర్ తీసుకోండి. ఏంటి అలా ప్రశ్నార్థకంగా చూస్తున్నారు. ఓ... మీకు టిష్యూ పేపర్ అంటే ఏంటో తెలీదా! ఏం లేదర్రా! అప్పుడప్పుడు మనం ఎవరింటికైనా ఫంక్షన్లకు వెళతాం కదా. అప్పుడు భోజనం పెడతారు. తినడం అయ్యాక చేతులు కడుక్కున్నాక తుడుచుకోవడానికి ఓ పేపర్ ఇస్తారే. అదే టిష్యూ పేపర్ అంటే. ఈ పేపర్‌ను మధ్యకు మడిచి కత్తిరించండి. ఇవ్వడు అది దీర్ఘచతురస్రాకారంలో వుంటుంది. అవునా. దాన్ని 3వ బొమ్మలో చూపించినట్టు మడవండి.

తర్వాత మడతలన్నీ వరుసగా వచ్చేట్టు కలిపి పట్టుకుని మధ్యలో దారంతో ముడి వెయ్యండి. అచ్చం 4వ బొమ్మలోలాగా అన్నమాట. ఇలా నాలుగైదు తయూరుచేసి ఒకదానిమీద ఒకటి పెట్టి గమ్‌తో అతికించండి. చక్కటి కాగితపు పువ్వు మీ చేతిలో వుంటుంది. దీన్ని మీ గది తలుపుకు అతికిస్తే సూపర్‌గుంటుంది.

అగ్నిప్రమాదం - జాగ్రత్తలు

S	P	A	C	E	H	E	A	T	E	R	K	R	A	D
M	I	C	H	W	I	N	D	O	W	Q	B	A	I	R
O	D	R	I	L	L	O	R	E	T	A	W	S	T	A
K	S	A	E	N	A	I	T	A	M	L	A	D	H	Z
E	U	W	F	N	E	T	G	F	Q	S	L	S	G	A
X	R	L	F	A	U	N	B	N	T	X	A	N	I	H
T	V	A	B	S	C	E	N	E	I	G	R	E	L	X
I	I	D	P	H	S	V	R	E	K	T	M	G	H	X
N	V	D	Q	E	E	E	C	R	M	M	E	Y	S	W
G	E	E	R	S	R	R	A	P	L	E	H	X	A	O
U	P	R	S	T	O	P	D	R	O	P	R	O	L	L
I	X	Z	I	P	S	M	O	L	D	E	R	I	F	Y
S	D	X	Q	Z	R	O	T	C	E	T	E	D	F	A
H	E	M	E	R	G	E	N	C	Y	B	U	R	N	T
E	D	I	X	O	N	O	M	N	O	B	R	A	C	S

హేయ్! ఈ పజిల్‌లో అగ్ని ప్రమాదాలు - అవి జరగకుండా తీసుకోవలసిన జాగ్రత్తలకు సంబంధించిన పదాలు వున్నాయి. వాటిని కనిపెట్టి కార్డుమీద రాసి పంపాలి.

మా చిరునామా:
ఇంగ్లీషు పజిల్,
బాలనేస్తాలు, ప్రజాశక్తి, స్ట్రీట్ నెం.1, అశోక్‌నగర్,
హైదరాబాదు.

ఇంగ్లీషు పజిల్-16

పజిల్ -14కి సమాధానాలు రాసినవారు

(పేరు పక్కన వున్న నెంబరు వారు గుర్తించిన పదాల సంఖ్య)

పి.పల్లవి (7), 6వ తరగతి, ఖమ్మం. బి.పాండురంగారావు (11), ఈమని.కె.కోటేశ్వరరావు (12), 8వ తరగతి, భువనగిరి, నల్లగొండ. టి. వసుంధర (5), 6వ తరగతి, కోతివానిపాలెం. ఎమ్.వి.మాధురి (14), సూర్యాపేట. ఓ. నాగేశ్వరి (14), 8వ తరగతి, మూసాపేట్, మహబూబ్‌నగర్. డి. ఇందిర (9), 10వ తరగతి, లక్ష్మీపేట, మెదక్. ఎస్. సిరి (14), 9వ తరగతి, నల్గొండ. ఎల్. కమల్ (14), 10వ తరగతి, అరండల్‌పేట, గుంటూరు.

పజిల్-15 సమాధానం

GODDARD	DIESEL	LENOIR	STEPHENSON	HOWE
GUTENBERG	DOUBLEDAY	LESTER	STETSON	LEAR
HOE	EDISON	MACINTOSH	WATT	REMINGTON
BABBAGE	FITCH	MARCONI	WHITE	DAVENPORT
BELL	FOKKER	MORSE	WHITNEY	DAVY
CARTWRIGHT	FRANKLIN	NAPIER	WRIGHT	NOBLE
COLT	FULTON	NIEPCE	NIPKOW	GATLING



ప్రత్యేకత ఏంటి?

హేయ్! ఇక్కడ ఓ ఏనుగు బొమ్మ వుంది కదా. అందులో ఓ ప్రత్యేకత వుంది. అదేంటో చెప్పకోండి చూద్దాం.

జవాబు

ఈ ఏనుగు అల్లాటప్పా ఏనుగు కాదు. elephant అన్న ఆంగ్ల అక్షరాలతో చేసిన ఏనుగు.

చిన్నారులూ!

ఈ వారం 'వీరి వీరి గుమ్మడి పండు వీరిపేరేమి'లో ఓ సంగీత దర్శకుడు వచ్చారు. ఫొటో చూడగానే ఆయనెవరో కనిపెట్టేసే వుంటారు. ఇప్పుడు మీరు యమ అర్జంటుగా ఏం చెయ్యాలంటే... కార్డు తీసుకుని ఆయన పేరు రాసి పోస్టు చేయండి. మీ పేరు, తరగతి, ఊరు ప్రచురిస్తాం. మా చిరునామా: వీరి పేరేమి? బాలనేస్తాలు, ప్రజాశక్తి, స్ట్రీట్‌నెం.1, అశోక్‌నగర్, హైదరాబాదు.

వీరి వీరి గుమ్మడిపండు...

వీరి పేరేమి?

సరైన సమాధానం రాసినవారు

కె.చరిత, 5వ తరగతి, సెయింట్ పాయిస్ గరల్స్ హైస్కూల్, హైదరాబాదు. **ఎమ్. అరవింద్**, 8వ తరగతి, మూసాపేట్, మహబూబ్ నగర్. **కె.కోమలి**, 10వ తరగతి, **బి.వనజ**, 9వ తరగతి, కోడూరు, గుంటూరు. **సి.శాంతమ్మ**, 10వ తరగతి, **ఎమ్. సునీల**, 8వ తరగతి, చీరాల. **ఎమ్. కరుణాకర్**, 9వ తరగతి, ఇంకొల్లు, ప్రకాశం. **బి. జయకృష్ణ**, 8వ తరగతి, మెదక్. **ఎల్. ప్రసున్నాంబ**, 7వ తరగతి, అశోక్ నగర్, హైదరాబాదు.

గతవారపు జవాబు:

వరుగుల రాణి

పి.టి.ఉష

చిన్నారి చిత్రకారులు



వి.రాజావంశీధర్, 7వ తరగతి, ఈమని.



జి.విజయ్ మోహన్, 8వ తరగతి, పెనుబల్లి, ఖమ్మం.

మహ్మద్ అశ్రఫ్ ఆజం, 9వ తరగతి, వరంగల్.

దరి చేరే దారేది!

నేస్తాలూ! ఇది చలికాలం కదా. అందుకని ఈ బొమ్మలో వున్న బాతుగారు కాస్త వెచ్చగా వుంటుందని **(south)** దక్షిణం వైపు వెళ్లాలనుకుంటోంది. కానీ దానికి దారి తెలీలా. మీరు కనిపెట్టండి చూద్దాం.



అది వరంగల్‌టౌన్.

తూర్పుపవనాలు మోసుకొస్తున్న చలిగాలుల అక్టోబర్ నెల.

కలెక్టర్ ఆఫీస్‌లో ఎల్డీసీగా కొత్తగా చేరిన కొమ్రెల్లి రాములు అతని స్నేహితుడు శేఖర్ ఏదన్నా సినిమాకెళదామని బయలుదేరారు.

ఖమ్మం క్రాస్‌రోడ్‌లో 'భారతీయుడు' సినిమా ఆడుతున్న థియేటర్‌లోకెళ్ళారు మిత్రులిద్దరూ.

ముసలిపాత్రలోని కమల్‌హాసన్ ఫ్లాష్‌బ్యాక్‌లో స్వాతంత్ర్యపోరాట ఘట్టాల దృశ్యం...

వీరనారి పుల్లమ్మ

శంకర్ - రమేష్‌రాజా

విదేశీ వస్త్రాల దహనంపేరిట తమను అవమానించినందుకు బ్రిటిష్ అధికారులు భారతీయ మహిళలను వివస్త్రలను చేశారు. వారి బట్టలు మళ్ళీ దక్కకుండా తగులబెట్టారు. చీకటిని, చెట్లను చాటుచేసుకుని ఆ రాత్రంతా ఉన్నారు. తెల్లవారుతుంటే...ఆ వెలుగులో...

ఆ అవమానాన్ని ఊహించుకుని, సహించలేక ఆ మహిళలు ఒకరితర్వాత ఒకరు జలపాతంలోకి దూకి ఆత్మహత్య చేసుకుంటున్నారు.

ఆ దృశ్యం చూస్తున్న కొమ్రెల్లి రాములుకు ఉదయం కలెక్టరాఫీసుకొచ్చిన ఆ ముసల్లమ్మ గుర్తొచ్చింది. ఆమె తెచ్చిన కాయితం గుర్తొచ్చింది. తన సెక్షన్ హెడ్ విసుక్కున్నప్పటి ఆమె వదనం గుర్తొచ్చింది. ఎంత విసుక్కున్నాడో అంత చిరాగ్గా డెస్క్‌పై పడేసిన ఆమె మెమోరాండం తాను తీసుకుని చదివినప్పుడు కనబడిన అక్షరాల వెనుకనున్న ఆవేదన గుర్తొచ్చింది.

సినిమా అయ్యాక తిరిగెళుతూ శేఖర్‌కు ఆమె గురించి చెప్పాడు. ఆఫీసుకొచ్చిన ఆ ముసలావిడ హెడ్ విసుక్కోగా... ఏం పాలుపోక చెట్టుకింద చప్టాపై కూర్చుని వెళ్ళిపోదామా...కాసేపాగాక మళ్ళీ వెళ్ళి బతిమలాడుదామా అని ఆలోచనగా ఉన్న ఆమె వద్దకు వెళ్ళి సానుభూతిగా అడిగితే ఆమె నోటెంట విన్న వీరోచిత గాథను చెబుతున్నాడు.

* * *

పంథొమ్మిదొందల నలభైల నాటి తెలంగాణా....

ఓ నిప్పుల గుండం...

నిప్పులగుండంపై సలసల కాగుతున్న ఓ కాగు...

ఆ కాగులో కళాపెళా కాగుతున్న నీళ్ళు...

తెలంగాణా అంతా నైజాం నవాబు పిడికిట్లో...గ్రామాలు దేశ్‌ముఖ్‌ల కాళ్ళకింద నలిగిపోతున్న రోజులు.

వీరికి ఎదురుతిరిగినోళ్ళపై విరుచుకుపడే రజాకార్ల పదఘట్టనలకు అణిగిమణిగినట్టున్న పల్లెలు.

ఆ పల్లెల నిండా రాజుకుని ఉన్న నైజాం వ్యతిరేక భూపోరాటం. ఆ పోరాటాన్ని అందుకున్న పల్లెల్లో...

చాకలి ఐలమ్మ భూమి తగాయిదాతో మొదలైన ఉద్యమాలు. ఆ ఉద్యమాలను మొగ్గలోనే తుంచేయాలని నైజాం పాదుషాహీ హుకుంలు.

పల్లెపల్లెలోనూ మొగవారికి కొరడాదెబ్బలు, వీపుపై బండకొయ్యలు.

కానీ ఆడవారిపై మరో అదనపుహింస వారి మానాలపై దాడి. అది తరతరాలుగా దోపిడీపాలకుల అణచివేత ఆయుధం.

అనేకమందిని తమ లైంగిక దాడికి గురిచేశారు. వాటినికూడా ఎదురొడ్డి వీరతెలంగాణా పోరును సాగించిన నాటి వీర వనితల్లో ఒకామె ఆ కలెక్టరాఫీసు చెట్టుకింద నిలబడ్డ వృద్ధమహిళ. ఆమె కొన్నె పుల్లమ్మ. తెలంగాణా పోరాట కార్యకర్త కొన్నె రామయ్య భార్య పుల్లమ్మ... నాటి తెలంగాణా వ్యవహారంలో...గ్రామసీమల పిలుపుల్లోని చాకలి పుల్లమ్మ.

* * *

వరంగల్‌జిల్లా పాలకుర్తి మండలం తొర్రూరు గ్రామానికి మెట్టినింటి కోడలుగా అడుగుపెట్టింది పుల్లమ్మ.

మనువాడిన భర్త కొన్నె రామయ్యకు అనుకూలవతే కాదు...అతని ఆశయాలలో కూడా సహధర్మచారిణియే.

నిజాంకి వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటాల్లో చురుకైన పాత్ర పోషించిందీ పుల్లమ్మ.

1947 ఆగస్టు 15న దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందన్న సంగతి తెలంగాణా మారుమూల పల్లె తొర్రూరుకి తెలియదు. దేశమంతా పోరాడి పోరాడి సేదతీరుతుంటే ఇక్కడ మాత్రం ఇంకా తీక్షణంగా పోరాటంలో మునిగే ఉన్నారు.

నెహ్రూ ప్రభుత్వం చేసిన ప్రయత్నాలు, పంపిన సైన్యం వల్ల భారతదేశ పరిధిలోకి ఈ తెలంగాణా రాకతప్పలేదు.

అప్పటి జనగామ ప్రాంతం అట్టుడికినట్లుంది. ఆ ప్రాంత దేశ్‌ముఖ్ విసునూరు రాంచంద్రారెడ్డి దురాగతాలకు అంతులేని ప్రాంతం. రజాకార్ల ఉపసేనాపతిగా నియమించబడ్డ ఆ జమీందారు ఇచ్చిన సమాచారంతో యూనియన్ సైన్యాలు అక్కడి పోరాటయోధులను, వారికి సహకరిస్తున్నవారిని అణిచేందుకు వస్తున్నాయి.

మిడతలదండులా వచ్చిపడుతున్న పోలీసుల బూట్ల కరకు శబ్దాలకు చెట్లపైనున్న పిట్టలు బిత్తరపోయి తమ కిలకిలా రావాలనాపేశాయి.

జరగబోతున్న దారుణాలను చూడలేనంటూ చంద్రుడు మబ్బుచాటుకి వెళ్ళాడు.

ఆ చీకటి ఆసరాచేసుకుని కమ్యూనిస్టు కార్యకర్తల్ని, గ్రామ మహిళలు వేరే చోటుకి చేరవేస్తున్నారు.

గ్రామం మధ్యలోనున్న రచ్చబండకు చేరిన పోలీసులకు, రజాకార్లకు ఊళ్ళో తాము వెదుకుతున్న ఒక్కడుకూడా దొరకలేదు.

ఉద్యమకారులను అందర్నీ సురక్షితంగా చేరవేసిన మహిళలు, బాల వాలంటీర్లు ఎవరిళ్ళకు వాళ్ళు ఏమీ ఎరగనివాళ్ళలాగా చేరుకున్నారు గానీ...ఓ పద్దెనిమిదేళ్ళ యువతి ఆలస్యమైంది.

ఆ యువతి ఆ ఊరి కొత్తకోడలు. చాకలి పుల్లమ్మ. పుల్లమ్మ అందరిలా అమాయకంగా ఇంటికి చేరాలంటే ఊరి రచ్చబండ మీదుగానే వెళ్ళాలి. కానీ అప్పటికే పోలీసులు, రజాకార్లు తమకెవరూ చిక్కలేదని బుసలుకొడుతూ అక్కడే ఉన్నారు.

వారికంటబడకుండా వెళ్దామని పక్కవీధిలోకి వెళ్ళి చెట్టుచాటున నిలబడింది.

ఆ చెట్టు దగ్గరికే లఘుశంక తీర్చుకోడానికొచ్చిన పోలీసు కంటబడ్డది పుల్లమ్మ.

ఈడ్చుకొచ్చి ఎస్సైముందు నిలబెట్టాడు. ఆమెవరో తెలిశాక...

బందబూతుల పర్వం మొదలైంది.

కార్యకర్తల ఆచూకీ చెప్పమని ఒత్తిడి ప్రారంభమయింది.

చూపిస్తానంటూ చీకటిదారితొక్కించి పరుగుపెట్టింది.

ఆమెను వెంబడిస్తున్నారు లేడివెంట పడ్డ పులుల్లాగా.

పట్టుబడ్డ పుల్లమ్మను బలాత్కారించబోగా పెనుగులాడి మళ్ళీ పరుగెట్టి, అడ్డంగా వచ్చిన బావిలోకి దూకేసింది. బావి నీళ్ళ అడుక్కి చేరిపోయింది.

బావిపైన నిలబడ్డాయి కామవికారపు తోడేళ్ళు.

ఆమె కదలికల కోసం చూశారు. నీళ్ళలో ఏ చడీచప్పుడూ లేదు. తమకందకుండా ఇలా బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్న ఆడాళ్ళలా పుల్లమ్మ కూడా చనిపోయిందని నిర్ణయించుకుని వెళ్ళిపోయారు.

ఈత వచ్చిన పుల్లమ్మ మూడుగంటలపాటు బావి నీళ్ళలో దాక్కుంది. నిటారుగా దూకటం వల్ల బావినీళ్ళలో గాయాలేమి తగల్లేదు.

ఉద్యమకారులను అందర్నీ సురక్షితంగా చేరవేసిన మహిళలు, బాల వాలంటీర్లు ఎవరిళ్ళకు వాళ్ళు ఏమీ ఎరగనివాళ్ళలాగా చేరుకున్నారు గానీ... ఓ పద్దెనిమిదేళ్ళ యువతి ఆలస్యమైంది. ఆ యువతి ఆ ఊరి కొత్తకోడలు. చాకలి పుల్లమ్మ. పుల్లమ్మ అందరిలా అమాయకంగా ఇంటికి చేరాలంటే ఊరి రచ్చబండ మీదుగానే వెళ్ళాలి. కానీ అప్పటికే పోలీసులు, రజాకార్లు తమకెవరూ చిక్కలేదని బుసలుకొడుతూ అక్కడే ఉన్నారు.

మర్నాడుదయం గ్రామస్తుల సాయంతో బయటికి వచ్చింది పుల్లమ్మ.

మరోసారి ఉప్పరగూడెంలో పుల్లమ్మకోసం పోలీసులు గాలిస్తుండగా... ముందే గ్రహించిన ఓ ముసలాయన పుల్లమ్మను గడ్డివామిలో దాచాడు.

ఎంత వెదికినా దొరకలేదని కక్షతో ఉన్న పోలీసుల కళ్ళు గడ్డివాముపై పడ్డాయి. గడ్డివామును తుపాకీ సన్నీలతో వెదికారు.

అందులో దాగివున్న పుల్లమ్మ వారికి చిక్కకుండా అక్కడినుంచి కూడా పరుగెత్తింది.

వెంటపడ్డారు ముష్కరులు.

అక్కడ దగ్గర్లో వున్న బావిలో దూకింది. బావిలో దూకిన చప్పుడు విన్న గ్రామజనం హమ్మయ్య తప్పించుకుంది అనుకున్నారు. పుల్లమ్మ చాకచక్యం వాళ్ళెరిగినదే.

కానీ పోలీసులు మాత్రం బావిలోకి తొంగిచూసి... ఏ కదలికా లేనందువల్ల చచ్చిపోయుంటుందని అనుకుని వెనుదిరిగారు.

ఒకసారి దేశ్‌ముఖ్ కుమారుడు జగన్మోహన్‌రెడ్డి(బాబుదొర) తన అనుచరులతో వచ్చి పుల్లమ్మ ఇంటిని తగులబెట్టాడు. అయినా అధైర్యపడలేదు.

దళంలో కొరియరుగా పనిచేసిన పుల్లమ్మ మృత్యుంజయురాలు.

1945 నవంబర్‌లో పాలకుర్తి నివాసి, అక్షరం ముక్కరాకపోయినా భూస్వామ్య వ్యతిరేక పోరుకి ఆద్యురాలైంది చాకలి ఐలమ్మ.

పాలకుర్తికి నాలుగు కిలోమీటర్ల దూరంలో ఉన్న తొర్రూరు నివాసి అయిన ఈ పుల్లమ్మ పోలీసుల, రజాకార్ల అఘాయిత్యాలకు బలికాకుండా తనను తాను కాపాడుకుంటూ ఉద్యమ కార్యకర్తలకు కొరియరుగా తన సేవలందించింది.

పుల్లమ్మ కాలంలోనే రజాకార్ల అఘాయిత్యాలకు బలికాకూడదని ముత్యాల లక్ష్మి, కన్నెబొర్ర లక్ష్మిలు బావిలో దూకి ప్రాణాలు విడిచారు. పుట్నాల రామక్క, ఝూటోతు పూలమ్మ, చిక్కుడు లచ్చమ్మ, తిరుపతమ్మలాంటి నారీమణులెందరో ఏనాటికైనా ఉదాహరణలుగా ఉన్నారు.

వారి కోవకు చెందిన పుల్లమ్మ నేటికీ సజీవ సాక్ష్యంగా బతికే వుంది.

* * *

వరంగల్ కలెక్టర్ ఆఫీసుకు వచ్చి అర్జీ పెట్టుకున్న పుల్లమ్మను ఇవ్వాళ పలుకరిస్తే....

"నేను వద్నాలుగు వేలు ఖర్చు చేసినప్పటికీ పింఛను రాలేదు. అనర్హులకు పింఛన్లు అందాయి. నాడు సాయుధపోరాటంలో పాల్గొన్న నాకు ఎందుకు ఇవ్వటంలేదు. నాకిప్పుడు 80 ఏళ్ళు. పోలీసులకు చిక్కిన తర్వాత తనన్నూ, భర్త వదిలిపెట్టి, బావి వద్ద గడ్డివాంలో దాచిపెట్టిన రైఫిల్, బుల్లెట్లు పోలీసులు తీసుకెళ్ళారు కూడా. అయినా నేటికీ ప్రభుత్వం పోరాటయోధుల పింఛను అందజేయట్లేదు. పింఛను అందజేసి నన్ను ఆదుకోవాలని కోరుతున్నా" అని అంటున్నది.

(వరంగల్ జిల్లా డివైఎఫ్ఐ కార్యవర్గ సభ్యుడు మామిండ్ల రమేష్‌రాజా పంపిన వ్యాసం ఆధారంగా ఈ రియల్‌స్టోరీ)

'మధ్యంతరం'

రుక్మిణి

నేను మేడమెట్లెక్కి నెమ్మదిగా గదిలోకి ప్రవేశించాను. అధ్వాన్నంగారు చాలా దీక్షగా... ఏకాగ్రతతో ఇంటిపైకప్పు వంక చూస్తున్నాడు. నేను అదేం పట్టించుకోకుండా ఓ దగ్గు దగ్గాను. వారు నావంక అహ్లాదంగా చూసి 'కూర్చో'మని ఆదరంగా సైగ చేశారు. నేను స్టూలు మీద కూలబడ్డాను. ఆ దినం ఆయనగారెందుకో మహా ఉల్లాసంగా కనిపించారు. మనిషి తనలో తానే ముసిముసిగా నవ్వుకుంటున్నారు. నాలుక చప్పరిస్తున్నాడు. అప్పుడప్పుడు కనిపించీ కనిపించనట్లుగా చంకలు గుద్దుకుంటున్నాడు. 'మధ్యంతరం... మధ్యంతరం' అని ఉల్లాసంగా తనలో తానే గొణుక్కుని ఆనందపడిపోతున్నాడు. నాకెటూ పాలు పోలేదు. వయసు మీరిపోవడం వల్లనైతేనేమి - బి.పి.లాంటివి పెరగడం వల్లనైతేనేమి ఇట్లా అనహజంగా ప్రవర్తిస్తున్నాడేమోనని కూడా నాకనిపించి కాస్తంత భయం కూడా వేసింది. ఏమో... చెప్పలేం... అధాటున లేచి మీదవడి మొహమంతా రక్కితే... జడుసుకుని, నెమ్మదిగా "ఏంటిసార్. ఏంటి వుల్లాసం' అని నెమ్మదిగా అడిగాను.

ఆయనగారు మాత్రం అరడజనుసార్లు తన్మయంగా 'మధ్యంతరం... మధ్యంతరం' అని గొణిగాడు.

"మధ్యంతరం ఏంటి సార్?' అని అయోమయంగా అడిగాను. 'ఓరి మూర్ఖుడా... నీ కనలు రాజకీయాలతో ఎలాంటి సంబంధం... పరిచయం లేదనుకుంటా... ప్చ్... యువకులు రాజకీయాలు తెలవక భ్రష్టు పట్టిపోతున్నారు. సరే విను. అతి త్వరలో రేపోమాపో కేంద్రంలోని యు.పి.ఏ. ప్రభుత్వం మటాష్.. హహహ్హా... (వికటాట్టహాసం చేసి లేచి నుంచుని రెండుసార్లు అంగవిన్యాసాలు చేసి కూలబడ్డాడు) ఈ ఢిల్లీ ప్రభుత్వం లటుక్కుమని కూలడం... మధ్యంతర ఎన్నికలు రావడం ఖాయం అని తేలిపోయిందిరా దరిద్రుడా!"

"ఎట్లా... మీరెట్లా చెప్పగలరు? నేను మూర్ఖంగానే అడిగాను.

"ఇటురా! (నా చెవి దగ్గర మూతి ఆనించాడు) విచ్చోడా - కాంగ్రెసోళ్ళు కమ్యూనిస్టుల మద్దతు తీసుకున్నారు గదా? కమ్యూనిస్టుల మద్దతు తీసుకున్న పార్టీ ఏదైనా బాగుపడుతుందా? కూలకుండా వుంటుందా! హహ్హహ్హ (మళ్ళా లేచి రెండు అంగవిన్యాసాలు చేసి కూలబడ్డాడు) వాళ్ళ ప్రభుత్వాలు నిలబడవ్... వాళ్ళు మద్దతిచ్చిన ప్రభుత్వాలు నిలబడవ్... అంతే" అనిక్రూరంగా నాకేసి చూశాడు.

"మరి బెంగాల్ సంగతేంటి?" అని బెదురుగానే అడిగాను.

"మూర్ఖుడా... అక్కడ వాళ్ళది నిజం బలం కాదు. శాస్త్రీయ రిగ్గింగు... ఏదో భూములు పంచారనుకో... అదిపుడు అప్రస్తుతం సరే... ఇప్పుడీ కాంగ్రెస్ వ్యతిరేక పార్టీలన్నీ గత్యంతరం లేక విధిగా బి.జె.పి.లో చేరతాయి. కాంగ్రెస్ పని గోవిందా... గోవిందా... (మళ్ళీ లేవడం... విన్యాసం... కూలబడడం)

"అది కాద్సార్... కాంగ్రెస్ వ్యతిరేక పార్టీలన్నీ ఒక ఫ్రంటు ఏర్పాటు చేసుకుంటేనో... ఎందుకంటే మీ పార్టీ అప్రతిష్ట పాలై వరుస ఓటములను... దెబ్బమీద దెబ్బతింటోంది గదా... చంద్రబాబు నాయుడు కూడా ఎన్నికలలో మీతో కలిసి పోటీ చేయడం వల్లనే కుప్పకూలిపోయానని ఒకటే మధనపడిపోతున్నాడట! చూస్తూ... చూస్తూ మరో పార్టీ చేతులు ఎట్లా కాల్చుకుంటుంది సార్!"

"దరిద్రుడా... మా నాయకత్వం మారిపోయింది. ఇపుడింక నమ్మకమైన మా ఆరెస్సెస్ భావాలు పరిపూర్ణంగా నింపుకున్న నాయకత్వం... బాధ్యతలు తీసుకుంది. హిందుత్వ ఎజెండాతో ముందుకు పోలేం... భవిష్యత్తు మీదే... విజయం మీదే!" (అట్లా అని ఓ రెండుమార్లు పొలికేకలు పెట్టాడు. అలిసి కూలబడ్డాడు).

తర్వాత పైకప్పు వంక సీరియస్‌గా చూస్తున్నాడు. నేను ఆశ్చర్యంగా తలపైకెత్తి చూశాను. పైన ఒక చిన్న ముంత సన్నని దారంతో బిగించబడి ఉంది. 'అందులో ఏముంది సార్' అడిగాను.

"నున్ని వుండలు... చూస్తుండు.. అవి లటుక్కున తెగి పడగానే మనిద్దరం తిందాం?"

"నాకేమనాలో అర్థం కాలేదు. పిల్లి శాపనార్థాలకు పుట్లు తెగవు గదా! ఎంత చిత్రం.. ఇంకా ఈ దేశంలో కాషాయ ఎజెండా రుద్దగలమనే అంధవిశ్వాసం.. ప్చ్.. ఏం చేయగలం... నేను నిట్టూర్చి చిన్నగా మేడమెట్లు దిగి వీధిలోకి వచ్చి పడ్డాను.

పాపం!! ✤

"భార్య పదిలంగుండాలనే వ్రతం లేదా?!"

త్రినేత్రి

ఆలా అడిగానని మా అమ్మమ్మ నన్నెంత కోపంగా చూసిందో...

కానీ వ్రతం చేసే పని హడావుడిలో ఉంది కదా... అందుకని ఏం అనలేకపోయింది.

మడిలో లేకపోతే నా వీపు వాయించేదే.

వెధవకానా...కాలేజీ చదువులనీ, ఆ హాస్టళ్లలో ఉంటూ...ఈ బుద్ధులా నేర్చుకునేది అని ఛెడామడా తిట్టేదే. కానీ పూజావ్రతంతో పాటు మౌన వ్రతం కూడా చేస్తోందనుకుంటా. నోరు విప్పకుండానే...గుడ్లురిమి చూసింది.

అలా అనకూడదంటూ వేలు నోటికడ్డంగా పెట్టుకుని సైగభాషా ప్రయోగం చేసింది.

పాపం అన్నట్టు లెంపలేసుకుంది.

అదికాదు అమ్మమ్మా...నువ్వేమో తాతయ్య బాగుండాలని ముందురోజు రాత్రినుంచే ఉపవాసముంటున్నావు. ఆయన ఆరోగ్యంగా ఉండాలని వేరే ఏ దేవతనో, దేవుణ్ణో రిక్వెస్ట్ చేస్తున్నావు. అందుకు చాలా నిష్టగా... నీట్‌గా... ప్రేయర్ అదే ప్రార్థిస్తున్నావు.

మరి తాతయ్యా నీకోసం పూజచేస్తాడా...

నీ బ్లడ్ ప్రెషర్ తగ్గాలని, నీ మోకాలి నొప్పులు, నడుంనొప్పులూ తగ్గాలని వ్రతమేదన్నా చేస్తాడా అనంటుంటే...

మా తాతయ్య ఒసేవ్ గడుగ్గాయీ...ఎందుకే అలా మీ అమ్మమ్మను విసిగిస్తావూ...ఇలా రా నాతో వాదులాడుదువుగానీ అని పిలిచాడు.

కాదు కాదు అరిచాడు.

కాకపోతే ఆ అరుపులో అమ్మమ్మ మీద అరిచేప్పటి కోపం తాలూకు హార్ష్‌నెస్‌లేదు.

ఆయనగారి ముద్దుల కూతురు కూతుర్ని కదా...

రాకరాక ఈ రెండురోజుల సెలవులకు ఈ ఊరికి వచ్చానని ఏమీ అనలేక అలా తన మాటలో మృదుత్వాన్ని వుంచాడు.

నిజంగా నాతో మాట్లాడాలని పిలవలేదు.

ఆయనగారు క్షేమంగా ఉండాలని చేసే వ్రతం కదా...దానికి అడ్డు తగలకుండా ఉంటానని.

అమ్మమ్మచేసే వ్రతం డిస్టర్బ్ కాకుండా చేయాలని.

పిలిచారు కదా అని తాతగారి దగ్గరకెళ్ళి చూద్దును కదా...

ఆయనగారు ఎంచక్కా పడక్కుర్చీలో జారగిలబడివున్నారు. చేతిలో సిగరెట్టు మహాదర్జాగా వెలుగుతోంది. చూసిపడేసిన ఆ రోజుటి పేపర్లూ కింద నేలమీద చిందరవందరగా పడేశాడు. అవికూడా అమ్మమ్మో... ఆయనగారి కొడుకుగారి పెళ్ళాం...అనగా కోడలు మహాలక్ష్మి వచ్చి సర్దాలన్నట్టుగా పడి వున్నాయి.

ఆ పనన్నా అమ్మమ్మా వాళ్ళకు తగ్గిచ్చినట్టుంటుందని నేను తీసి మడతల్లో మడతచేర్చి వారి తరువాత తాతవారి కొడుకు మగమహారాజావారు... అంటే మావయ్య చదివేందుకు అప్పుడే విసిరిన పేపరులా సర్దాను.

నీకెందుకే ఆ శ్రమ. మీ అమ్మమ్మ ఏం ఏడుస్తోంది లోపల అని రోజువారీ అలవాటుకొద్దీ అనేశాడు.

ఆ అరుపుకు అలవాటుకొద్దీ అదిరిపడిన అమ్మమ్మ తను రాబోయి...తన కోడలిని వెళ్ళిచూడమని అనబోయింది.

మౌనవ్రతం చెడుతుందని మళ్ళా సైగభాషాప్రయోగం.

ఇంట్లో అమ్మమ్మ... ఇవ్వాళ కూడా తన భర్తకు కోపం తెప్పించినందుకు లెంపలేసుకుని ఉంటుంది.

మా అత్తయ్య పేపరు సర్దడానికొచ్చి...నా చేతిలోని మడిచిన పేపరు తీసుకుంది. ఆ పేరిట వెనుక పెరట్లో పచార్లు కొడుతున్న తన భర్త మహాశయులకు ఆ పేపరు ఇచ్చి మరి కాస్సేపు విశ్రాంతినివ్వడానికి లోపలికి తీసుకెళ్లింది.

సుజాతా నువ్వు లోపలికి రావే అంటూ నన్నూ పేపరుతో పాటు తీసుకుపోయింది.

మావయ్యా నువ్వు కూడా ఏంటి? చదువుకున్నవాడివి కదా... రోజూ ఆడవాళ్ళు చాకిరీ చేస్తూనే ఉన్నారుకదా... ఈరోజు మీ వంటి భర్తలు ఆయురారోగ్యాలతో పదికాలాల పాటు కళకళలాడుతూ ఉండాలని, మీకోసం వ్రతాలు చేస్తున్నారు కదా. ఆ పేరుతో అదనంగా పిండివంటలూ, కూరలూ తదితర చాకిరీ ఉంటుంది కదా. కనీసం ఇవ్వాళన్నా ఆ పని మీరు చేయకూడదా అనన్నాను.

అసలు భార్యలు పదిలంగా ఉండాలనే వ్రతం ఏదన్నావుంటే మీ చేత చేయించి చూడాలి అన్నాను.

అవునురా సుజీ...అమ్మ చాకిరీ నేనూ చిన్నప్పటినుంచీ చూస్తూనే ఉన్నాను. ఇలాంటి పండుగ పబ్బాలంటూ...నోములు, వ్రతాలంటూ మరింత చాకిరి. అందుకనే మీ అత్తయ్యన్నా చేతికింద వుంటుందని రెండురోజులు ముందు పంపించా అన్నాడు.

అంటే నువ్వు కూడా అక్కడ రోజూ వంటింటి చాకిరీ చేసే అత్తయ్యే ఇక్కడా చేయాలంటావా మావయ్యా అనబోయాను.

అది ముందే గ్రహించినట్టున్నాడు. నేను చేయబోతే అమ్మే వారిస్తుంది. నాన్న చూశాడంటే ఆ పేరుతో అమ్మనే మరో మాట అరుస్తారు. ఆ తరం వాళ్ళకు తెలిసిందదే. వాళ్ళ చుట్టూవున్న సమాజపు ఆలోచనలలాగే వున్నాయి మరి. ఆ ఆలోచనల్లో మార్పులు వచ్చినకొద్దీ ఆడపని, మగపని అనే తేడాలు పోతాయి. ఒంటరి వంటిళ్ళూపోతాయి అన్నాడు.

ఆ మాటలు ఏ కొద్దో చెవిన పడిన మా అమ్మమ్మ ఆనందించగల్గడమే తప్ప ఏంచేస్తుంది.

మడి కట్టిన మా అమ్మమ్మ, మడిలో లేకుండానే సాయపడుతున్న మా అత్తయ్య, ఇలా వాదనచేస్తూ నేనూ...

ముగ్గురం మూడుతరాల ఆడవాళ్ళం.

మూడు అంతరాల ఆలోచనలవాళ్ళం.

డాక్టర్ జి.వెంకటేశ్వర్లు, ఎం.బి.బి.ఎస్.



రక్తమార్పిడి

వ్యాప్తి చెందే వ్యాధులు - తెలుసుకోవలసిన విషయాలు

రక్తం ప్రాణాపాయ సమయాల్లో 'సంజీవిని' లాంటిది. అందుకనే రక్తానికి విశిష్టమైన ప్రాముఖ్యత వుంది. ప్రాణాపాయంలో ఉన్న రోగికి ఆరోగ్యవంతుని రక్తాన్ని ఎక్కించే ప్రక్రియనే రక్తమార్పిడి (బ్లడ్ ట్రాన్స్‌ఫ్యూజన్) అంటారు.

ప్రస్తుతం రక్తం కొరత మన దేశంలోనే కాక ప్రపంచ వ్యాప్తంగా వుంది. రక్తాన్ని సేకరించేవి, నిల్వ వుంచేవి బ్లడ్ బ్యాంకులు. ఇవి ఏటా సుమారు రెండు మిలియన్ యూనిట్ల రక్తాన్ని సేకరిస్తున్నాయి. యూనిట్ రక్తం అంటే 300 మిల్లీ లీటర్లు. రక్తం అవసరం సేకరిస్తున్న రక్తానికి రెట్టింపు వుంటోంది. రక్తం అవసరం అధికమై అందుబాటు తక్కువవడంతో 'రక్తవర్తకం' లాభప్రదంగా వుంటుందని కొంతమంది 'రక్తవర్తకులు' పుట్టుకొచ్చారు. వీరికి తరచు రక్తం అమ్ముకోడానికి అలవాటు పడ్డ వృత్తి రక్తదాతలు (ప్రొఫెషనల్ బ్లడ్ డోనర్స్) తోడయ్యారు. కొందరు స్వార్థపరులైన వైద్యులు చేతులు కలిపారు. ఫలితంగా రక్తం అగ్రశ్రేణి వ్యాపార వస్తువయిపోయింది. రక్తదానాన్ని వృత్తిగా స్వీకరించేవాళ్ళు రోజురోజుకీ పెరిగిపోతున్నారు. వీరినుంచి సేకరించే రక్తానికి చాలా రక్తనిధుల్లో ఎలాంటి పరీక్షలు జరవకుండానే, రక్తమార్పిడులు జరిగిపోతున్నాయి. ఫలితంగా రక్తమార్పిడుల ద్వారా వ్యాప్తి చెందే ఎయిడ్స్ వంటి భయంకర వ్యాధులు విజృంభిస్తున్నాయి. ఒకప్పుడు రోగిని బ్రతికించడంకోసమని నిస్వార్థంగా రక్తాన్ని సేకరించిన 'సీసా' నేడు 'మనీ' సేకరించే సీసాగా మారింది. మానవత్వంతో, స్వచ్ఛందంగా సాటి మనిషి ప్రాణాన్ని రక్షించడం కోసం చేయాల్సిన రక్తదానం నేడు మానవత్వాన్ని మంటకలిపి మనీకోసం రక్తదానం చేస్తున్న, చేయిస్తున్న నేపథ్యంలో ముక్కూమొహం తెలియని వ్యక్తుల నుంచి సేకరించిన రక్తాన్ని స్వీకరించడం వల్ల కలిగే అనర్థాలను, ఆర్థిక నష్టాలను ప్రజల ముందుంచడం కోసమే ఇక్కడ రక్తమార్పిడుల గురించి విపులంగా రాయాల్సి వచ్చింది. రక్తదానం పట్ల ఎందరో లేనిపోని అశాస్త్రీయ అపోహలను పెంచుకొని చదువుకున్న వారు సైతం, రక్తం అవసరమైనప్పుడు అజ్ఞానంగా ప్రవర్తిస్తూ, కుటుంబ సభ్యుల్ని, ప్రాణమిత్రుల్ని కోల్పోతున్నారు.

రక్తం అంటే ఏమిటి?

శాస్త్రరీత్యా రక్తం ద్రవరూప బంధన కణజాలం. ఆరోగ్యవంతులైన వారిలో సుమారు అయిదు లీటర్ల రక్తం వుంటుంది. ఇది హృదయ స్పందన (హార్ట్‌బీట్)ల వల్ల రక్తనాళాలలో నిరంతరం ప్రవహిస్తూ తన విధులను నిర్వర్తిస్తుంది. మానవ రక్తంలో 55 శాతం ద్రవరూపంలో ఉంటుంది. దీనినే 'ప్లాస్మా' అంటారు. మిగిలిన 45 శాతం రక్తకణాలుంటాయి. వీటిలో ఎర్రరక్తకణాలు (ఆర్.బి.సి.), తెల్లరక్తకణాలు (డబ్ల్యు.బి.సి.) ప్లేట్‌లెట్స్ ప్రధానమైనవి.

ప్లాస్మాలో 90 శాతం నీరుంటుంది. మిగిలిన 10 శాతం అల్బుమిన్, గ్లోబ్యులిన్, ఫైబ్రినోజన్ అనే రక్త ప్రొటీన్‌లు, సోడియం, పొటాషియం, కాల్షియం, మెగ్నీషియం, ఫాస్ఫరస్, ఐరన్, కాపర్ వంటి మూలకాలుంటాయి. ప్రొటీన్‌లు అనీమియా రాకుండా నిరోధిస్తాయి. ఫైబ్రినోజన్ మాత్రం రక్తం గడ్డ కట్టడంలో ప్రముఖ పాత్ర వహిస్తుంది. మూలకాలు రక్తం రసాయనికతను క్రమబద్ధీకరిస్తుంటాయి. (పిహెచ్-7.45). ఫైబ్రినోజన్ తొలగించిన ప్లాస్మానే 'సీరం' అంటారు. ఈ ప్రొటీన్‌లు కాలేయంలో నిరంతరం తయారవుతాయి.

ఎర్రరక్త కణాలు, ఎముక మూలగ (బోన్ మారో) నుంచి పుడతాయి. వీటి జీవితకాలం (లైవ్‌స్పాన్) 120 రోజులుంటుంది. ఇవొక క్యూబిక్ మిల్లీ లీటరు రక్తంలో 4.5 నుంచి 5.5 మిలియన్ల దాకా ఉంటాయి. స్త్రీలలో ఈ సంఖ్య కాస్త తక్కువగా వుంటుంది. ప్రతిరోజూ సుమారు 20 వేల కోట్ల రక్తకణాలు పుడుతుంటాయి. గిడుతుంటాయి. ఎర్రరక్తకణాలలో, 'హీమోగ్లోబిన్' అనే ఎర్రని వర్ణక పదార్థముంటుంది. ఇది శరీర భాగాలకు ప్రాణవాయువు (ఆక్సిజన్) సరఫరాలో ప్రముఖ పాత్ర వహిస్తుంది. తెల్ల రక్తకణాలనే 'ల్యూకోసైట్స్' అంటారు. వీటిని మరల కణంలో గల కేంద్రకం (న్యూక్లియస్), విధుల ఆధారంగా న్యూట్రోఫిల్స్, ఇసినోఫిల్స్, బేసోఫిల్స్, మోనోసైట్స్, లింఫోసైట్స్‌గా విభజించారు. ఆయా రక్తాన్ని బట్టి ఇవి కొన్ని గంటల నుంచి అయిదారు రోజుల వరకు జీవిస్తాయి. ఒక క్యూబిక్ మిల్లీ లీటరు రక్తంలో 4 వేల నుంచి 11 వేల వరకు తెల్ల రక్తకణాలుంటాయి. ఇవి వ్యాధి నిరోధకత (ఇమ్యూనిటీ)లో ప్రధాన పాత్ర వహిస్తాయి.

ప్లేట్‌లెట్స్ ఒక క్యూబిక్ మిల్లీలీటరు రక్తంలో 2 లక్షల నుంచి 4 లక్షల వరకు వుంటాయి. వీటి జీవితకాలం 5 నుంచి 9 రోజుల వరకు ఉంటుంది. ఇవి రక్తం గడ్డ కట్టడం (బ్లడ్‌క్లాటింగ్)లో ప్రముఖ పాత్ర నిర్వహిస్తాయి. రక్తంలోని ఎర్ర రక్తకణాలలోగల ప్రతిజనకాలు (ఎంటిజెన్స్), ప్లాస్మాలోగల ప్రతిరక్షకాలు (ఏంటిబాడీస్) ఆధారంగా రక్తాన్ని ఎ, బి, ఒ, ఎబి గ్రూపులుగా వర్గీకరించారు. వీటిలో మరల ఆర్.హెచ్. పాజిటివ్, ఆర్.హెచ్.నెగెటివ్‌లు ఉంటాయి. సాధారణంగా 'ఎ' గ్రూపు రక్తం సుమారు 20 శాతం మందిలోను, 'బి' గ్రూపు రక్తం 30 శాతం మందిలోను 'ఎబి' గ్రూపు రక్తం 30 శాతం మందిలోను, 'ఎబి' గ్రూపు రక్తం 5 శాతం మందిలోను, 'ఒ' గ్రూపు రక్తం 45 శాతం మందిలోను ఉంటుంది. వీటిలో ఏ గ్రూపు రక్తం, ఒ గ్రూపు రక్తం అన్ని గ్రూపుల వారికీ ఎక్కించవచ్చు. అందువల్ల 'ఒ' గ్రూపును యూనివర్సల్ డోనర్ (విశ్వదాత) అంటారు. అయితే 'ఒ' గ్రూపువారికి మాత్రం 'ఒ' గ్రూపు రక్తమే ఎక్కించాలి. అలానే 'ఎబి' గ్రూపు రక్తం గల వారికి ఏ గ్రూపు రక్తాన్ని అయినా ఎక్కించవచ్చు. అందుకని 'ఎబి' గ్రూపు యూనివర్సల్ రిసీపియంట్ (విశ్వగ్రహీత) అంటారు.

ఒక ఆర్.హెచ్.ఫ్యాక్టర్ విషయానికి వస్తే 85 శాతం ఆర్.హెచ్.పాజిటివ్ రక్తాన్ని కలిగి ఉంటారు. ఆర్.హెచ్.పాజిటివ్ రక్తం గల వ్యక్తికి ఆర్.హెచ్.పాజిటివ్ లేదా ఆర్.హెచ్.నెగెటివ్ రక్తాన్ని ఇవ్వవచ్చు. ఆర్.హెచ్.నెగెటివ్ రక్తం గల వ్యక్తికి ఆర్.హెచ్.నెగెటివ్ రక్తమే ఎక్కించాల్సి వుంటుంది. అయితే అత్యవసర పరిస్థితులలో సమయానికి ఆర్.హెచ్.నెగెటివ్ రక్తం దొరకక్కపోతే, ఆర్.హెచ్.పాజిటివ్ రక్తాన్ని ఒక్కసారి ఎక్కించవచ్చు. కాని మరోసారి రక్తమార్పిడి అవసరం వస్తే ఆ వ్యక్తులకు ముఖ్యంగా స్త్రీలలో ఆరోగ్యపరంగా సమస్యలు

ఎదురయ్యే ప్రమాదం ఉంది.

రక్తమార్పిడి అవసరం ఎందుకు వస్తుంది?

నేడు పెరిగిపోయిన మోటారు వాహనాలు, వాటిని నడపడంలో నిర్లక్ష్యం వల్లగానీ, పొరపాట్ల వల్లగానీ, జరిగే ప్రమాదాలలోగానీ, మరే ఇతర ప్రమాదాలకయినా గురయి శరీరంలోని రక్తం సగానికి పైగా పోతే ప్రాణాపాయ స్థితి ఏర్పడుతుంది. అప్పుడా వ్యక్తి బతకాలంటే అత్యవసర రక్తమార్పిడి తప్ప మరో మార్గం లేదు. ఇంకా శస్త్ర చికిత్సా సమయంలోనూ, తీవ్ర దీర్ఘకాల రక్తహీనత (అనీమియా)తో బాధపడుతున్న వారికి, హీమోఫిలియా, రక్త క్యాన్సర్, పుట్టుకతోనే హీమోగ్లోబిన్ నిర్మాణంలో లోపాలున్న (థాలసీమియా) వారికి రక్తమార్పిడి అవసరమవుతుంది. నేటి ఆధునిక శస్త్ర చికిత్సా పద్ధతులు, మందులతో పాటు, ప్రాణాపాయ స్థితిలోవున్న వారికి ఊపిరి పోయగలదీ రక్తమార్పిడి, అంటే రోగికి ఎక్కించే ప్రతి రక్తపు బొట్టు ప్రాణాపాయస్థితి నుంచి బయటపడడానికి ఒక మెట్టవుతుంది. రక్తం కొరత అధికంగా వుండడంతో ఇటీవల కాలంలో దీర్ఘకాల వ్యాధులకు రక్తమార్పిడి బదులు రక్త పదార్థాల మార్పిడి (బ్లడ్ కాంపోనెంట్ థెరపీ) ప్రాధాన్యత సంతరించుకుంటోంది. మొదట్లోనే చెప్పిన, రక్త నిర్మిత పదార్థాలను రక్త పదార్థాలంటారు. రక్తాన్ని వివిధ రక్త పదార్థాలుగా విడగొట్టే ప్రక్రియను 'కాలమ్ క్రోమాటోగ్రఫీ' అంటారు. ఈ మధ్యనే మన దేశంలో రక్త పదార్థాలను విడగొట్టే అత్యాధునిక శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన బ్లడ్ బ్రేకింగ్ సెంటర్లను ఏర్పాటు చేశారు.

రక్త పదార్థాల మార్పిడి వల్ల చాలా ప్రయోజనాలున్నాయి. ఒక వ్యక్తి నుంచి సేకరించిన రక్తం నుంచి చాలా మంది రోగులకు ఆయా వ్యక్తుల అవసరాలను బట్టి రక్త పదార్థాలను ఇవ్వవచ్చు. ఉదాహరణకు హీమోఫీలియా వ్యాధిగల రోగికి కేవలం, రక్తంలో ఏంటీహీమోఫిలిక్ ఫ్యాక్టర్ (ఫ్యాక్టర్-8) ఇస్తే సరిపోతుంది. అలానే అనీమియాతో బాధపడే వారికి ఎర్రరక్త కణాలు, కిడ్నీ మార్పిడి చేయించుకున్న వారికి తెల్ల రక్తకణాలు, రక్తక్యాన్సర్ రోగులకు ఉత్పత్తి సంఖ్య తగ్గితే ప్లేట్‌లెట్‌లు అవసరమవుతాయి. ఇంకా శరీరం కాలిన రోగులకు ప్లాస్మా, దీర్ఘకాల కాలేయ వ్యాధిగ్రస్తులకు రక్తంలోని ప్రొటీన్ పదార్థాలు ఇవ్వాల్సి వుంటుంది. రక్త పదార్థాలు ఇవ్వాల్సి వుంటుంది. రక్త పదార్థాలను మామూలు రక్తాన్ని నిల్వ చేసే కాలం కన్నా ఎక్కువ కాలం నిల్వ చేయడానికి వీలుంది.

రక్తదానానికి అర్హులెవరు?

18 సంవత్సరాల నుండి 55 సంవత్సరాల మధ్య వయస్సు గల ఆరోగ్యవంతులు రక్తదానం చేయడానికి అర్హులవుతారు. రక్తదానం చేసే వ్యక్తికి మలేరియా, టైఫాయిడ్, సిఫిలిస్, గనేరియా, జాండిస్, మూర్ఛవ్యాధి (ఎపిలెప్సి), హీమోఫిలియా, క్షయ, కుష్టు, మూత్రపిండ, కాలేయ సంబంధ వ్యాధులు, రక్తపోటు, రక్త క్యాన్సర్, డయాబెటిస్, ఆస్మా, హెచ్.ఐ.వి. మొదలైన వ్యాధులు గానీ, వ్యాధులకు చెందిన చరిత్రగానీ ఉండకూడదు. అంతేకాక రక్తదాతలలో ఎటువంటి జన్యుసంబంధమైన వ్యాధులు కూడా ఉండరాదు. ఏదైనా మేజర్ ఆపరేషన్ చేయించుకున్న వారు కనీసం ఒక సంవత్సరం పాటు రక్తదానానికి అర్హులు కారు. సజీవ సూక్ష్మ జీవులతో తయారైన, వ్యాధి నిరోధక టీకాలు వేయించుకున్న వారు కూడా కొంతకాలం పాటు రక్తదానం చేయకుండా ఉంటేనే మంచిది.

ఇంకా వైద్యశాస్త్రపరంగా దాత రక్తంలో హీమోగ్లోబిన్ 70-80 శాతం తగ్గకుండా వుండాలి. అప్పుడే ఆ వ్యక్తి రక్తదానానికి అర్హుడవుతాడు. రక్తదానానికి అర్హతను తప్పనిసరిగా వైద్యులే నిర్ణయించాల్సి ఉంటుంది.

మహిళలు అర్హులేనా?

మహిళలు కూడా రక్తదానం చేయవచ్చు. అందులో అనుమానాలకు, అపోహలకు, అభ్యంతరాలకు తావులేదు. మహిళలు రక్తదానం చేయడం వల్ల వారికి ఎలాంటి ఇబ్బందులుండవని అనడంలో ఎట్టి సందేహం అక్కర్లేదు. అయితే రుతుస్రావం అప్పుడు, గర్భవతిగా వున్నప్పుడు రక్తదానం చేయకూడదు. ప్రసవించిన తర్వాత బిడ్డకు పాలిస్తారు కనుక సుమారు ప్రసవించిన ఆరు నెలల వరకు రక్తదానం చేయకుండా ఉండడమే మంచిది. బహిష్టులు ఆగిపోయిన తర్వాత రక్తదానం చేయకూడదు.

రక్తాన్ని ఎలా నిల్వ చేస్తారు

ప్రభుత్వ బ్లడ్ బ్యాంకులలో రక్తసేకరణకు డిస్పోజబుల్ ప్లాస్టిక్ బ్యాగ్స్‌ను, నీడిల్స్‌ను ప్రభుత్వం సరఫరా చేస్తుంది. ఈ బ్యాగ్స్‌లో సేకరించిన రక్తానికి వివిధ రసాయనాలను కలిపి ప్రత్యేక ఫ్రిజ్‌లలో 4 డిగ్రీల నుండి 6 డిగ్రీల సెంటీగ్రేడ్ ఉష్ణోగ్రత వద్ద 21 రోజుల నుండి 42 రోజుల వరకు నిల్వ చేయవచ్చు.

సాధారణంగా రక్తాన్ని ఎ.సి.డి. (ఏసిడ్ సిట్రేట్ డెక్స్‌ట్రోజ్) ద్రవంలో 21 రోజుల వరకు నిల్వ చేయవచ్చు. అదే సిపిడి (సిట్రేట్ ఫాస్ఫేట్ డెక్స్‌ట్రోజ్) ద్రవంలో 28 రోజులు, సిపిడి-ఏ ద్రవంలో 35 రోజులు, సిపిడి-ఎ-2 ద్రవంలో రక్తాన్ని 42 రోజులు నిల్వ చేయడానికి వీలున్నది. తగిన ఉష్ణోగ్రత దగ్గర, తగిన పరిమాణంలో ద్రవాలు కలిపినా, రోజులు గడిచిన కొద్దీ రక్తంలోని కణాల సంఖ్య తగ్గిపోతూ ఉంటుంది. కనుక ఎక్కువ రోజులు నిల్వ ఉంచిన రక్తం అంత మంచిది కాదు.

నేడు లభిస్తున్న రక్తమెలాంటిది?

ప్రస్తుతం దేశంలోని చాలా రక్త నిధులలో లభ్యమవుతున్న రక్తం వృత్తి రక్తదాతల నుంచి సేకరించినదేననడం సత్యదూరం కాబోదు. అనేక దుర్వ్యసనాలకు అలవాటు పడ్డవారు రక్తం అమ్ముకొనే వారిలో ఎక్కువగా ఉండడం చాలా విచారాన్ని కలిగించే విషయం. చాలా తరచుగా వారి రక్తాన్ని అమ్ముకునే వారిని 'ప్రొఫెషనల్ బ్లడ్ డోనర్స్' (వృత్తి రక్తదాతలు) అంటారు. అలా కాకుండా డబ్బు అత్యవసరమైనప్పుడు మాత్రమే రక్తాన్ని అమ్ముకునే వారిని 'పెయిడ్ బ్లడ్ డోనర్స్' అంటారు. వీరిలో నిరుద్యోగులు ఎక్కువగా ఉంటున్నారు. మానవతా దృక్పథంతో స్వచ్ఛందంగా రక్తాన్ని దానం చేసే వారిని 'వాలంటరీ బ్లడ్ డోనర్స్' (స్వచ్ఛంద రక్తదాతలు) అంటారు. ఒకప్పుడు రక్తదానం వాలంటరీ బ్లడ్ డోనర్స్‌తోనే ప్రారంభమయింది. దురదృష్టవశాత్తు మధ్యకాలంలో, పెరిగిపోయిన రక్తవ్యాపారులు, వృత్తి రక్తదాతల పుణ్యమా అని స్వచ్ఛంద రక్తదానానికి విలువ లేకుండా పోవడంతో, ఇంతకుముందు వీరిలో ఉన్న ఉత్సాహం ఇప్పుడు ఉండడం లేదు.



ఇంకా రోగికి అవసరమైన రక్తాన్ని రోగి బంధువులే దానం చేస్తే వారిని 'రీప్లేస్‌మెంట్ బ్లడ్ డోనర్స్' అంటారు. ఈ విధమైన రక్తదానం అన్ని విధాలా శ్రేయస్కరమైంది. అత్యుత్తమమైంది. దురదృష్టకరమైన విషయమేమిటంటే ఇంతకుముందు చెప్పినట్లుగా మనకు లభ్యమవుతున్న రక్తంలో 80 శాతం ప్రొఫెషనల్ బ్లడ్ డోనర్స్ నుంచి సేకరిస్తున్నదే. వీరిలో కొందరు వారానికోసారి కూడా రక్తం అమ్ముకుంటున్నారంటే నమ్మశక్యం కాకపోవచ్చు. కాని అది వాస్తవం. నేడు రక్తం లైసెన్సు లేని ప్రైవేట్ బ్లడ్ బ్యాంకులలోనే కాక క్లినికల్ లేబరేటరీలలో కూడా దొరుకుతుందంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. ఒక ఫ్రిజ్ ఉంటే చాలు ఈ దేశంలో అదొక బ్లడ్‌బ్యాంకుగానే చలామణి అవుతోందంటే అతిశయోక్తి కాదు. అదుపు లేకుండా రక్తం సేకరించే సెంటర్లు వెలువడడంతో వృత్తి రక్తదాతలు వారం తిరక్కముందే ఒక్కోచోట, ఒక్కోపేరు చెప్పి, ఒక్కోఅడ్రస్ ఇచ్చి రక్తం అమ్ముకుంటున్నారు. అంతేకాక ఐరన్ టాబ్లెట్లు తీసుకుంటే శరీరంలో రక్తం త్వరగా పడుతుందనే అపోహలో, స్వంతంగా కొనుక్కొని కొందరు, రక్తసేకరణ కేంద్రాలు సరఫరా చేస్తుంటే కొందరు వాడుతున్నారు. రక్తదానానికి, రక్తదానానికి మధ్య ఉండవలసిన కనీస మూడు నెలల వ్యవధి కూడా ముగియకుండానే మళ్ళీ మళ్ళీ అజ్ఞానంగా రక్తం అమ్ముకోవడం వల్ల రక్తదాతలు రక్తహీనత (అనీమియా)కు గురై ఆరోగ్యం కోల్పోయి హాస్పిటల్‌లో అడ్మిట్ అయిన సందర్భాలు కూడా లేకపోలేదు.

వినియోగదారులు ఇక్కడ గమనించాల్సిన విషయం ఏమిటంటే, తరచూ ఇలా రక్తం అమ్ముకునే వారి నుంచి సేకరించే రక్తంలో తగిన ప్రమాణంలో రక్తకణాలుండవు. కనుక రక్తంలో హీమోగ్లోబిన్ శాతం అతి తక్కువగా ఉంటుంది. వాస్తవానికి అసలు రక్తమార్పిడిలో ప్రధాన ఉద్దేశ్యం రోగి, శరీరావయవాలకు ఆక్సిజన్ సరఫరాలను మెరుగుపరచడమే. ఈ ఆక్సిజన్ సరఫరా ప్రధానంగా రక్తంలోని హీమోగ్లోబిన్ శాతం మీద ఆధారపడి వుంటుంది. రక్తమార్పిడి రక్తంలో సరైన శాతంలో హీమోగ్లోబిన్ లేకపోతే ఇక ఆ రక్తం ప్రాణాపాయ రోగికి ఏ పాటి జీవం పోస్తుందో వేరే చెప్పనక్కరలేదు.

ప్రతి ఒక్కరూ తమ రక్తం ఏ గ్రూపుకు చెందిందో తెలుసుకొని ఉండడం మంచిది. అందువల్ల అత్యవసర పరిస్థితుల్లో తాను స్వయంగా, చికిత్సాపరంగా ప్రయోజనం పొందవచ్చు. అంతేకాక ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి స్వచ్ఛందంగా రక్తదానం చేసి ఆదుకోవచ్చు. తన రక్తం ద్వారా మృత్యునగర అంచున ప్రాణం కోసం పరితపిస్తున్న రోగికి నిండు జీవితం ప్రసాదించానన్న సంతృప్తి రక్తదాతకు అనిర్వచనీయమైనదనీ వేరే చెప్పాలా. ✤

బడి కతలు

మన విద్యా వ్యవస్థపై వచ్చిన పుస్తకాలను వేళ్ళమీద లెక్కబెట్టుకోవచ్చు. 'చదువు', 'పల్లె పలిచింది' లాంటి నవలలు తప్ప వేరే ఏమీ లేవు. కథలు మాత్రం చాలామటుకు నోస్టాల్జియా పరిధిని దాటిపోలేదు. అంతేకాని మన విద్యా వ్యవస్థను ఆవరించుకొనియున్న నిరాసక్తత, సంస్కరణల పేరిట కొనసాగే అస్తవ్యస్తతను – ప్రభుత్వపరంగా, ఉపాధ్యాయుల పరంగా, ఊరి రాజకీయాల వరంగా అన్ని కోణాలలో విశ్లేషించుకునే ప్రయత్నం ఇంతవరకు జరగలేదు. ఆ కొరతను పూరించడానికి ఉత్తరాంధ్ర రచయితలు చేసిన ఒక ప్రయత్నమే ఈ 'బడికతలు'.

అందరికీ విద్య అనేది కేవలం నినాదప్రాయంగానే మిగిలిపోయింది. పాఠశాలకు పక్కా భవనాలు లేవు. నల్లబోర్డు లాంటి కనీస బోధనా పరికరాలకు కొరతే. గ్రామాలకు టీచర్లు రారు. వచ్చినా బోధన తప్ప, బోధనేతర పనులతోనే కాలం వెళ్ళిపోతుంది. ఇలా వారు చెప్పేది లేదు. పిల్లలు నేర్చుకునేది లేదు. అసలు ఉద్యోగ బాధ్యతను నిర్వహించలేని ఉపాధ్యాయుల ఆవేదనకు నిదర్శనంగా చింతా అప్పల నాయుడుగారి 'పేకాయ.....' కథ, అట్టాడ అప్పల్నాయుడుగారి "పర్యవస్థ"ను చెప్పుకోవచ్చు. "పర్యవస్థ" కథ అద్భుతమైన వ్యంగ్యంతో అలరారిన మంచి కథ. ఇందులో 'ఊరి ముందరలో తరాలుగా నిలబడిపోయిన ఊరుమ్మడి పరికరంలా కనిపించింది స్కూలు! గాని ఆ పరికరం ఊరిని ప్రభావితం చేస్తుందా? ఊరు ఆ పరికరాన్ని ప్రభావితం చేస్తుందా?" అనేది ఎప్పటికీ తేలని సమస్యే.



'బడికతలు' (కథా సంకలనం)
సంపాదకత్వం, ముద్రణ మరియు ప్రతులకు :
స్నేహకళాసాహితి, కురుపాం;
వెల : రు.25, పేజీలు : 66

పిల్లల పట్ల ప్రేమ, బోధన వట్ల ఆసక్తిగలవాడే మంచి టీచర్ అనిపించుకుంటాడు. అలాంటి టీచర్లే ఎక్కువగా ఈ కథల్లో కనిపిస్తుంటారు. సంక్షేమ హాస్టళ్ళ విద్యార్థులు పడే బాధలు – చిత్ర హింసలకు బడి మానేయకుండా, వాటన్నింటిని అధిగమించి చదివి పైకెదగాలని ఒక బాలుడికి కర్తవ్యాన్ని బోధించిన మాష్టారిని మల్లీపురం జగదీష్ అల్లిన "అక్షరాల దారిలో" చూడవచ్చు. విద్యార్థుల ధ్యాసను చదువుపైకి మళ్ళించడానికి ఒక హెడ్మాష్టర్ చేసిన ప్రయోగం ఎలా ఫలించిందో తెలుసుకోవాలంటే ఐ.వి.నరసింహం గారి 'హింసధ్వని' చదివి తెలుసుకోవాల్సిందే. పిల్లల పట్ల ప్రేమ, క్రమశిక్షణ, నిజాయితీగల టీచర్లకు విలువలేని ఈ కాలంలో, వాళ్ళు ఇంటా-బయటా విచ్చోళ్ళ కిందనే జమకట్టబడతారు. ప్రస్తుత పరిస్థితులతో రాజీపడక జీవచ్ఛవంలా కాలం గడుపుతున్న ఒక మేష్టారి దీనగాథను గంటేడు గౌరు నాయుడుగారు "జీవన్మృతులకు" కథ ద్వారా తెలుసుకోవచ్చు. వీటితో పాటు అవకాశవాదం, కుల రాజకీయాలకు బడిని వేదికగా చేసుకునే 'అల్పజీవులు' ఉపాధ్యాయులలో కూడా ఉంటారని డా॥ఉపాధ్యాయుల గౌరీశంకర్‌రావుగారు తన కథలో తెలియజేశారు.

చిన్న పిల్లల మనస్తత్వాలకు అద్దం పట్టిన కథలు "చోటు", "నీటిచక్రం", పెద్దల వర్గ విభేదాలు చిన్నపిల్లల మనసులను ఎలా కలుషితం చేస్తాయో బడి నేపథ్యంలో దాసరి రామచంద్రరావుగారు వివరించిన విధానం బాగుంది. నీటి కరువు కుటుంబాలను ఎలా చిందరవందర చేస్తుందో, ఒక చిన్నపిల్ల పరంగా చెప్పిన విధానం మనసును కదిలిస్తుంది. కథ చెప్పిన విధానంలో చిన్న పిల్లల మనస్తత్వాన్ని పి.కమలకుమారి అద్భుతంగా చిత్రీకరించగలిగారు. స్వంతలాభం కోసం విద్యార్థులను పెడదోవ పట్టించేవాళ్ళు, రేపు తమ పిల్లలు కూడా అదే బాటన నడిస్తే ఎలా షాక్ తింటారో "తమ దాకా వస్తేగానీ" తెలుసుకోలేరని బడబాగ్ని శంకరరాజు నిరూపిస్తారు. మొత్తానికి మన విద్యావిధానంలో ప్రాథమిక విద్య నిర్వర్తించాల్సిన పాత్రను వివరించే ఈ కథలు, మనం చేస్తున్న పొరపాట్లను సరిదిద్దుకోవాల్సిన ఆవశ్యకతను కూడా తెలియజేస్తాయి.

- కె.పి.అశోక్ కుమార్

స్వీకారం



నేటి రాజకీయ సామాజిక పరిణామాలు
రచన : బి.ఎస్.రాములు; వెల:రు.150/-;
పబ్లిషర్స్ & డిస్ట్రిబ్యూటర్స్ : యూనివర్సిటీ ఆఫ్ సోషల్ ఫిలాసఫీ, విశాలసాహిత్య అకాడమి, 2-2-186/53/5, రామకృష్ణనగర్, బాగ్ అంబర్‌పేట, హైదరాబాద్

సందర్భాలు
రచన : నల్లి ధర్మారావు; వెల:రు.20/-;
ప్రతులకు : కళింగసీమ పబ్లికేషన్స్, పాలకొండరోడ్, శ్రీకాకుళం-1, ప్రజాశక్తి పబ్లిషింగ్ హౌస్ అన్ని బ్రాంచీలు; విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్ అన్ని బ్రాంచీలు

సింగరేణి సంస్కరణలు ఒక పరిశీలన
రచన : పిట్టల రవీందర్; వెల:రు.20/-;
ప్రతులకు : అన్ని ప్రముఖ పుస్తకాల షాపుల్లో

ఉద్యానవనాల బెంగుళూర్

శంకర్

కర్నాటక రాజధాని బెంగుళూర్ మన దేశపు సుందర ఉద్యానవనం. దక్షిణ భారత దేశపు అతి సుందరమైన నగరాలలో బెంగుళూర్ ముఖ్యమైనది. కర్నాటక అనగానే మనకు మైసూరు, మైసూరుప్యాలెస్ ఠక్కున ఎలా గుర్తుక వస్తాయో...అలా గ్రీన్ సిటీ బెంగుళూర్ కూడా గుర్తుకు వస్తుంది. ఇది ఆ రాష్ట్రపు రాజకీయ రాజధాని మాత్రమే కాదు, అందమైన టూరిస్టు ప్రాంతాలక్కూడా రాజధానియే.

కొన్ని ప్రాంతాలకు, అక్కడి అందాలకు, ప్రకృతిపరమైన సీజన్ కలిసిరావాల్సివుంది. కానీ ఈ బెంగుళూరుకి టూర్ వెళ్ళడానికి ఆ సీజను, ఈ సీజను అనేది లేదు. అన్ని ఋతువుల్లోనూ, ఎప్పుడు వెళ్ళినా బెంగుళూర్ అందాలను మన అనుభూతులలోకి అనువదించు కోవచ్చు. మన దేశంలో ఐదవ మహానగరమైన మన బెంగుళూర్ ఇప్పుడు ఆసియాలోనే అతి త్వరగా అభివృద్ధిచెందుతున్న నగరంగా కూడా ప్రసిద్ధికెక్కింది.

ఈ నగరాన్ని స్థానిక ప్రముఖుడు కెంపెగౌడ 1537లో ఏర్పడిచాడని ప్రతీతి. విజయనగర సామ్రాజ్య పతనం అనంతరం గౌడలు, బీజాపూర్ సుల్తానుల, మరాఠాల నుంచి మైసూరు రాజవంశీయుల చేతిలోకి వచ్చిందని చెబుతారు. 1956నుండి బెంగుళూర్ కర్నాటక రాజధాని అయ్యింది.

విధాన్ సౌధం-విస్తుబోయే భవననిర్మాణ కౌశలం

ఈ భవంతి ఆధునిక బెంగుళూర్‌కి కొలమానం లాంటిది. 1954లో దీనిని నిర్మించారు. ఈ భవనం యావత్తు గ్రానైట్ రాయితో నూతన ద్రవిడ శైలిలో నిర్మించారు. పూర్వ మైసూరు రాష్ట్ర ముఖ్యమంత్రి కె హనుమంతయ్య దీని నిర్మాణానికి తన మేథస్సునంతా ఉపయోగించారు. ఈ ఐదంతస్తుల భవనాన్నే 'విధాన్ సౌధ'గా రాష్ట్ర సచివాలయాన్ని, అసెంబ్లీని నిర్వహిస్తున్నారు. దీని ప్రధాన ద్వారం దంతపుచెక్కడం పనితనంతో అలంకరించారు.



కబ్బన్‌పార్క్

విధానసభ దరిదాపుననే 300 ఎకరాల విస్తీర్ణంలో ప్రకృతిపచ్చదనాన్ని పొదిగిన ఈ కబ్బన్‌పార్క్‌ను 1864లో లార్డ్ కబ్బన్ నిర్మించాడు. ఈ పార్క్‌ను బెంగుళూర్ మహానగరారణ్యపు ఒయాసిస్సు అంటారు. ఎర్రరంగులో మెరిసిపోయే హైకోర్టు ప్రాంగణానికి ఆకుపచ్చటి నేపథ్యతెర(బ్యాక్‌డ్రాప్)లా నయనమనోహరంగా ఉంటుంది. ఈ పార్కును ఆనుకొనే పబ్లిక్‌లైబ్రరీ, దాని ఆవరణలోని గులాబీతోట, జవహర్‌బాలభవన్ ఉన్నాయి.



లాల్‌బాగ్

18వ శతాబ్దంలో టిప్పూసుల్తాన్ అభివృద్ధిచేసిన ఈ లాల్‌బాగ్ ప్రఖ్యాతిచెందిన 'బొటానికల్ గార్డెన్'. పెద్దపెద్ద వృక్షాలు, అరుదైన వృక్షజాతులు ఎన్నో ఉన్నాయి. మనల్ని ముగ్ధుల్నిచేసే ఎర్రపూలగుత్తుల 'గుల్‌మొహర్' చెట్లు బారులుతీరి ఉన్నాయి. లండన్ క్రిస్టల్ ప్యాలెస్ లాగా ఇందులో నిర్మించిన 'గ్లాస్ హౌస్' మనల్ని ఎంతో ఆకట్టుకుంటుంది.

నందీశ్వరాలయం

ఏకశిలా నంది ఆలయం బెంగుళూర్‌లోని పురాతన దేవాలయం. ద్రావిడశైలి శిల్పకళకు దర్పణం ఈ ఆలయం.

ఇవేకాక అల్సూర్ సరస్సు, బెన్నార్‌ఘట్ట నేషనల్ పార్క్ నంది హిల్స్, నృత్యగ్రామం లాంటి ప్రదేశాలు చూడదగ్గవి.

ఈ అందాలనగరానికి చేరుకోవడానికి దేశంలోని అన్ని ప్రధాన రైలు, రోడ్డు మార్గాలున్నాయి. ఆయా రాష్ట్రాల టూరిజం శాఖలు, ప్రైవేట్ ట్రావెలింగ్ ఏజెన్సీలు యాత్రికులను ఇక్కడకు చేరవేయ డానికి ఎన్నో సౌకర్యవంతమైన ఏర్పాట్లు చేస్తాయి.

చలపాక ప్రకాష్



స్వయంకృషి, పట్టుదల, అచంచల విశ్వాసంతో ముందడుగేసి ఉన్నత శిఖరాలకు ఎదిగిన అరుదైన వ్యక్తులలో 'కవిశిరోమణి' ఆచార్య రావికంటి వసునందన్ అట్టడుగు స్థాయి నుండి ఉన్నత స్థాయికి అసామాన్యునిగా ఎదిగిన వ్యక్తి. సమర్థుడైన అధికారిగా పేరు తెచ్చుకుని విశ్వవిద్యాలయ స్థాయిలో డీన్ పదవి వరకు ఎదిగిన ఆయన, నిరంతర సాహిత్య సాంస్కృతిక రంగాలలో పరిశ్రమించే బహుముఖ ప్రజ్ఞాశాలి. కవిగా, సాహిత్యవేత్తగా, విమర్శకునిగా, అధ్యాపకునిగా, రచయితగా, నటుడిగా, సాంస్కృతిక రంగ ప్రముఖునిగా, కాలమిస్ట్‌గా, ఉపన్యాసకునిగా, వ్యాఖ్యాతగా బహుముఖ కోణాలలో దర్శనమిచ్చే ఆచార్య రావికంటి వసునందన్ గురించి ఈ వారం 'కళాసాహితి'.

నిరంతర సాహిత్య సాంస్కృతిక రంగాల కృషీవలుడు

కరీంనగర్ జిల్లా కమాన్‌పూర్ గ్రామంలో 4 మే 1949లో శ్రీమతి జగ్గమాంబ, శ్రీకృష్ణయ్య దంపతులకు వసునందన్ జన్మించారు. ప్రాథమిక విద్యను అభ్యసించే నాటి నుండే సాహిత్య సాంస్కృతిక అంశాలపై ఎంతో ఆసక్తిని ఏర్పరచుకున్నారు. ఉన్నత విద్యలను అభ్యసించాలని ఆయన ఆనాడు ఏర్పరచుకున్న ఆసక్తే భవిష్యత్తులో ఉన్నత విద్యాధికుడిగా తీర్చిదిద్దింది. జీవిత ప్రస్థానంలో నిలబడేందుకు ఉపాధి మార్గాలను అనుసరిస్తూనే ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి ఎం.ఏ. (తెలుగు) పూర్తి చేశారు. ఆ రోజుల్లోనే జ్ఞానపీఠ పురస్కార గ్రహీత డాక్టర్ సి.నారాయణరెడ్డి వద్ద ఆత్మీయ అంతరంగిక శిష్యునిగా ఆయన ప్రేమాభిమానాలను, ఆశీస్సులను పొందారు. ఎం.ఏ. పూర్తి చేసిన వసునందన్ 'భూమిక-ఒక సమగ్ర పరిశీలన' అన్న అంశంపై ఎం.ఫిల్ డిగ్రీని, 'ఆధునికాంధ్ర కవిత్వంలో మానవతావాదం - విశ్వంభర విలక్షణత' అనే అంశంపై పి.హెచ్.డి. డిగ్రీని అందుకున్నారు. సాహితీవేత్తగా అనేక రచనలు చేసిన ఆయన, ఆ సందర్భంలోనే ఆచార్య సి.నారాయణరెడ్డి, అభినవ పోతన స్వర్గీయ డా॥ వానయామాలై వరదాచార్యులు, దాశరథి, ఇరివెంటి కృష్ణమూర్తి వంటి ఎందరెందరో ప్రముఖుల అభినందనలు, ఆశీస్సులను అందుకున్నారు.

డా॥ బి.ఆర్.అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలోని తెలుగు శాఖలో లెక్చరర్‌గా ఉద్యోగం ప్రారంభించి ప్రొఫెసర్ స్థాయికి అంచెలంచెలుగా ఎదిగారు. ప్రస్తుతం అదే విశ్వవిద్యాలయంలో ఆర్ట్స్ ఫ్యాకల్టీ డీన్‌గా పని చేస్తున్నారు. వసునందన్ హైదరాబాద్‌తో సహా రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలలో వున్న సాంస్కృతిక, నాటక కళా సంస్థలతో, వాటి కార్యక్రమాలతో వసునందన్‌కు విడదీయరాని అనుబంధం వుంది. చిన్నతనం నుంచే నాటకరంగంపై మమకారం ఉన్న ఆయన వివిధ నాటక

పల్లె రత్నాలు

పల్లె కన్నెకు...
ఆకుపచ్చ జలతారు...
చీరలేవి...
భూమి పై ...
రైతుబిడ్డల ఉషారైన...
నడక లేవి ...
మల్లె మనసుల ...
కరచాలనముతో ...
విల్లివిరిసిన ...
నిష్కల్మష నవ్వులేవివి...
పాడిపంటలు...
సిరిసంపదల ... సంక్రాంతి ...
శోభాయమానాలేవి...
ఎటు చూసినా...
నేలతల్లిబిడ్డల గుబాళింపులు...
ఏడచూసిన విరగబండిన...

పసిడిపంటల రాసులేవి...
ఏడబోయెనో పల్లెతల్లి పసుపుకుంకుమలు
వలస పక్షులై ఎగిరిపోయి...
ఆకలి దప్పికలతో ఇగురుపోయి...
రాజకీయ కుట్రలతో
కుళ్ళిపోయి ...కృశించి పోతున్న...
నడియాడే జీవశ్చవాల వల్లకాడే...
పల్లెలో అణువణువునా ఆవిష్కృతమవుతోంది
భూమి పగిలి... రైతుగుండెకు ఆటుపోటులు
తెచ్చి...
ఆకలి చావుకో...అనామక ఆత్మహత్యకో
గురిచేసి ...చంపుతుంటే
పల్లె మలమలామాడిన ఆకులా వుంది...
పల్లె రత్నాలు... నగర కాలిచెప్పులకు
పొదుగులవుతున్నాయి ...

- ఎం.వి.స్వామి

ప్రదర్శనలలో వేషాలు వేశారు.

రచనలు :

వసునందన్ పలు రచనలు పుస్తకరూపంలో కూడా వచ్చాయి. రతీ-ప్రద్యుమ్నము (గద్యకథా కావ్యం), వేణీసంగమం (గద్యం-పద్యం), గురుకులము (విమర్శనాత్మక గద్యకథా కావ్యం), భావదీపికలు (సాహిత్య వ్యాస సంపుటి), భారతం (పద్యకావ్యం), సాధన (వచన కవితా సంకలనం), బలి (గేయకావ్యం) 'మానవ మనస్తత్వ కావ్యం, అష్టాక్షరి, సినారె ఎనిమిది కృతులపై వ్యాసాలు, భూమిక-ఒక సమగ్ర పరిశీలనం ఎం.ఫిల్ సిద్ధాంత వ్యాసం, ఆధునికాంధ్ర కవిత్వంలో మానవతావాదం, శ్రీరామచరితామృతమ్, పాటలు, ప్రయోజన దండకాలు, కలం కదిలితే వచన కవితల సంపుటి, లోవెలుగు 'ముక్తకాలు' అన్నవి ఆయన ముద్రిత గ్రంథాలు కాగా సమగ్ర సాహిత్యం ఐదు సంపుటాలుగా తేవాలని ఆయన పట్టుదలతో కృషి చేస్తున్నారు.

కొన్ని సినిమా పాటలు కూడా రాసిన ఆయన, ఆకాశవాణి, దూరదర్శన్‌లలో సాహిత్య ప్రసంగాలు, కవితలు, చర్చాగోష్ఠులలో కూడా అనంఖ్యాకంగా పాల్గొన్నారు. 'ఈటీవీలో ఎందరోమహానుభావులుకు స్క్రిప్ట్ సమకూర్చారు. విస్సా టీవీ వసునందన్ ఇంటర్వ్యూ ప్రత్యేకంగా ప్రసారం చేసింది. అంబేద్కర్ విశ్వవిద్యాలయం కోసం డి.డి.-8, మన టీవీ రూపొందించే విద్యాసాహిత్య కార్యక్రమాలకు వసునందన్ రూపకల్పన, పర్యవేక్షణ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ వున్నారు కూడా.



సత్కారాలు, పురస్కారాలు :

సాహిత్య, సాంస్కృతిక రంగాలలోని ఇన్ని ప్రక్రియలకు వసునందన్ అందించిన సేవను గుర్తించిన పలు సంస్థలు ఆయన్ని అవార్డులు, పురస్కారాలతో సత్కరించుకున్నాయి. 1982లో డాక్టర్ దేవులపల్లి కృష్ణశాస్త్రి స్మారక పురస్కారం, 1993లో స్వాతంత్ర్య సమరయోధుడు తేరాల జగదీశ్వర్ స్మారక పురస్కారం, 1993లో శిల్పా ఆర్ట్ క్రియేషన్స్ ఉత్తమ విద్యావేత్త అవార్డు, 2002లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తమ అధ్యాపక అవార్డు, 2003లో డా॥ వానమామలై వరదాచార్య సాహిత్య పురస్కారం, 2004లో సారస్వత జ్యోతి మిత్రమండలి వారి డా॥ వానమామలై జగన్నాథాచార్య స్మారక పురస్కారం, 2004లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ తారణ ఉగాది సాహిత్య పురస్కారం ఎ.పి.ఎ.యు.ఎన్.సమాఖ్య కడపవారి స్వర్ణపతకం, డా.జె.ఆర్.ఎడ్యుకేషనల్, జగిత్యాల రజతోత్సవ పురస్కార స్వర్ణపతకాన్ని, మరెన్నో రాష్ట్ర వ్యాప్తంగా అవార్డులు, రివార్డులను అందుకున్నారు. తన కవిత్వాన్ని సామాజిక చేతనతో [illegible] జీవిత చిత్రణ, సామాజిక సమస్యలను ఇతివృత్తంగా తీసుకొని రచనలు మలిచే వసునందన్ సమాజానికి పనికివచ్చే ఎన్నో ఉపయుక్త గ్రంథాలతో పాఠకులకు విజ్ఞాన విపంచికలను అందిస్తున్నారు. బహుముఖ ప్రజ్ఞను ప్రదర్శిస్తున్న వీరు తన కృషిని ఈ విధంగానే ముమ్మరం చేస్తూ భవిష్యత్తులో తన సేవలను సాహిత్య సాంస్కృతికరంగాలకు అందిస్తూ ముందుకు సాగాలని, పాఠకులు, ప్రేక్షకుల హృదయాలలో చెరగని ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకోవాలని ఆశిద్దాం. ❖

బలపం పట్టాల్సిన చేతులు...

డోలు వాయిస్తున్న నాలుగేళ్ల వెంకన్న

బలపం పట్టి 'అ, ఆ, ఇ, ఈ'లు దిద్దాల్సిన చేతులు డోలు పట్టాయి.... తండ్రి వాయిస్తున్న సన్నాయికి ఆ చిట్టి చేతులు లయబద్ధంగా డోలు వాయిస్తుంటే ఎవరయినా చూస్తూ ఉండిపోవాల్సిందే.... నిండా నాలుగేళ్లు కూడా లేని ఆ బాలుడు పొట్టకూటికోసం పడుతున్న తంటాలు చూపరులను జాలిగొలుపుతోంది....

కృష్ణాజిల్లా బాపులపాడు మండలం రేమల్లెకు చెందిన నాలుగేళ్ల వయసుగల వెంకన్న పొట్టకూటికోసం డోలుపట్టి తండ్రి వెంట భిక్షాటనకు వెళుతున్నాడు. ప్రతిరోజూ రెండు మూడు గ్రామాలు కాలినడకన తండ్రితోపాటు తిరుగుతున్నాడు. తండ్రి వాయిస్తున్న సన్నాయికి పెదాలు బిగించి లయబద్ధంగా డోలు వాయిస్తుండటాన్ని చూసిన వారు ముక్కుమీద వేలేసుకుంటున్నారు. తోటివారు పలకా బలపం పట్టి బడికి వెళుతుండగా వెంకన్న మాత్రం డోలుపట్టి ఎండనకా, వాననకా వీధులవెంట తిరగడాన్ని చూసి అయ్యో పాపం అంటూ జాలిపడుతున్నారు. తమకు తోచింది అంతో ఇంతో ఇస్తున్నారు. చిన్నవయసులోనే వెంకన్న పడుతున్న తంటాల గురించి అడిగితే చదివించే తాహతు తన దగ్గర లేదని తెలిపాడు. 'వీడు రాబట్టే జనం నాలుగు డబ్బులు వేస్తున్నారు, లేకుంటే పస్తులే' అంటూ వాపోయాడు. తన పెద్దకొడుకు 'పిట్టలదొర' వేషంతో భిక్షాటన చేస్తుంటాడని తెలిపాడు. తానూ, వెంకన్నా కలసి ఇలా డోలు వాయిస్తూ భిక్షాటన చేస్తుంటామన్నాడు. రోజుకు 50 రూపాయలు వస్తాయని చెప్పాడు.

'ఇప్పుడు పల్లెల్లో పనులు లేవు... భిక్షమేసేవారు కరువయ్యారు... అందుకే ప్రతిరోజూ పట్టణం బోతున్నాం' అని వాపోయాడు. పేదరిక నిర్మూలనకు ప్రభుత్వం ఏమేరకు కృషి చేస్తోందో వెంకన్నను చూస్తే ఇట్టే అర్థమవుతుంది.

- ఆర్.అచ్యుతరావు,

న్యాయసలహాలు

జి.ఎల్.నరసింహారావు, హైకోర్టు న్యాయవాది

సివిల్ తగాదాలు కోర్టులోనే

నేను మనిలెండర్ లైసెన్స్ హోల్డర్‌ని. నేను మనిలెండర్ షాప్ పెట్టలేదు. చిన్న మొత్తంలో ఫైనాన్స్ చేస్తున్నాను. నాకు రావలసిన బాకీలు చాలా వున్నాయి. అయితే నేను పోలీస్ స్టేషన్‌కు వెళితే న్యాయం జరుగుతుందా లేక కోర్టుకు వెళితే బాగుంటుందా;? నాకు న్యాయం తొందరగా ఎక్కడ దొరుకుతుంది ? రు.2,000లు తీసుకున్నతని మీద కోర్టుకు వెళితే బాగుంటుందా? ఈ రెండువేల రూపాయలు లీగల్ నోటీస్, కేసువేస్తే ఎంత ఖర్చవుతుంది. ఇంకో అతను పదివేలు తీసుకున్నాడు. అతను 10-9-02లో తీసుకున్నాడు. ఇతనికి లీగల్ నోటీస్, కేస్ వేస్తే ఎంత ఖర్చవుతుంది. నేను మూడు శాతం వడ్డీకి అప్పు ఇస్తున్నాను. వడ్డీకి ఎంత నుండి ఎంతవరకు ఇవ్వాలి చెప్పగలరని ప్రార్థన. ఇంకొకతను రు.12,000 తీసుకున్నాడు. ఒకతను రు.12,000లకు రాసి ఇచ్చిన ప్రాంసరి నోట్ మీదవున్న సంతకం నాధికాదు అంటున్నాడు. ఇంకో అతను రు.2,000లు తీసుకున్నాడు. ఇతను కూడా ప్రాంసరీ నోట్ రాసి ఇచ్చాడు. కాని సెక్యూరిటీ కూడా ఉన్నాడు. ఇతను కూడా ప్రాంసరీ నోట్ సెక్యూరిటీ ప్లేస్‌లో నేను జామీను ఉంటానని సంతకం చేశాను. అయితే రెండువేల రూపాయలు తీసుకున్న అతను హైదరాబాద్ విడిచి వెళ్ళిపోయాడు. జామీను ఉన్న వాడిని అడిగితే అతను పారిపోయాడు. రు.2,000లు నేను కూడా ఇవ్వను అంటున్నాడు. నేను మనీ లెండింగ్ లైసెన్స్ తీసుకొని ఏమి ప్రయోజనం. ఈ మనీ లెండింగ్ లైసెన్స్‌ని ఎలా ఉపయోగించుకోవాలి తెలియజేయగలరని ప్రార్థన. ఈ మనీ లెండింగ్ లైసెన్స్‌ని పోలీస్ స్టేషన్‌లో తీసుకువెళ్తే నాకు న్యాయం జరుగుతుందా?

- బి.శివకుమార్, జియాగూడ, హైదరాబాద్

వడ్డీ వ్యాపారం అనే వ్యాపారం చేయాలంటే తప్పకుండా 'మనిలెండర్ లైసెన్స్' తీసుకోవాలి. అలా తీసుకోకుండా వడ్డీ వ్యాపారం చేస్తే చట్టరీత్యా నేరం అవుతుంది. మీరు ఎవరికి వడ్డీకి వచ్చినా తగు ప్రాంసరీ నోటు వున్నది కావున మీరు కోర్టులో దావా వేయాల్సి ఉంటుంది. మీరు తీసుకున్న మనిలెండింగ్ లైసెన్స్ ఉన్నది అని పోలీస్ స్టేషన్‌కు మామూళ్ళకోసం వెళ్ళకూడదు. ఏదైనా క్రిమినల్ కేసు ఉంటేనే పోలీస్ స్టేషన్‌కు వెళ్ళాలి. ఇచ్చి పుచ్చుకునేవి పూర్తిగా సివిల్ తగాదాలు. మీరు నేరుగా కోర్టులోనే కేసు వేయాల్సి ఉంటుంది. మీరు మూడు రూపాయల వడ్డీ అని చెప్పారు. మూడు రూపాయల వడ్డీ చట్టరీత్యా నేరం. అలా మీ ఇష్టమొచ్చినంత వడ్డీ తీసుకోకూడదు. రెండు రూపాయల వడ్డీ కన్నా ఎక్కువ వడ్డీ తీసుకోవడం, రాసుకోవడం తప్పవుతుంది. రు.2000పైన కోర్టుకు వెళ్ళాల్సిందే. రు.10,000లోపలైతే హైదరాబాద్ సిటి సివిల్ కోర్టులో స్మాల్ కాజెస్ కోర్టులు వున్నాయి. కేసులు త్వరగా తేలుతాయి. ఆరు నెలలు, ఒక సంవత్సరం లోపున మీకు న్యాయం జరుగుతుంది. జామిన్‌దారు మీద కూడా మీరు డబ్బులు రాబట్టుకోవచ్చు. మీకు అయిన ఖర్చులు, వకీలు ఫీజు, అన్నీ మీరు ఇదే కేసులో పొందవచ్చు. దావా అనగా 'ఒరిజినల్ సూట్' అంటారు. రు.10,000లోపైతే స్మాల్‌కాజ్ కేసు అంటారు. రు.10,000 దావా వేస్తే వకీలు ఫీజు కాకుండా రు.1000ల వరకు ఖర్చవుతుంది. అది అంతా ప్రతివాది వద్ద మీరు తిరిగి పొందగలుగుతారు.

ఇల్లరికం-దత్తత-ఆస్థిహక్కు

మేము ముగ్గురు అన్నదమ్ములం ఇద్దరు అక్కా చెల్లెల్లు. మా నాన్నగారు చనిపోయి 5 సంవత్సరాలు అయినది. ఇప్పుడు సంవత్సరం క్రితం మా అమ్మ సబ్ రిజిస్టర్ ఆఫీస్‌లో ఇద్దరు కొడుకులని సంతకం పెట్టిందట. పెద్ద కొడుకు అయిన నేను 20 సంవత్సరాల క్రితం ఇల్లరికంగా వచ్చాను. కాని మా అమ్మ నాకు ఆస్తి పంచమంటే నీకు నేను మా తాతయ్యకి దత్తతగా ఇచ్చానని అంటోంది. మా నాన్నగారు కాని, మా అమ్మకాని ఇల్లరికం ఇచ్చేటప్పుడు ఆస్థి ఏ మాత్రం కూడా నాకు రాయలేదు. ఇప్పుడు తన తదనంతరం ఆయన ఆస్థిలో మా అమ్మకూడా నాకు ఆస్థి ఇవ్వనంటోంది. పైగా నా అన్నదమ్ములు కూడా నాకు ఆస్థి ఇవ్వనంటున్నారు. మా అమ్మ మీద నేను ఎటువంటి కేసైనా పెట్టవచ్చా? సలహా ఇవ్వగలరు.

- ఒకసోదరుడు, విజయనగరం

మీరు 20 సంవత్సరాల క్రితం మీ కుటుంబం నుండి ఇల్లరికం వెళ్ళానంటున్నారు. అక్కడ మీకు ఇల్లరికంతో ఆస్థి వచ్చి ఉంటుంది. (ఇల్లరికమా? దత్తతా? అనేది మీరు సరిగా రాయలేదు రెండింటికి చాలా తేడా వుంది) బహుశా దత్తత అయితే మీ తండ్రి గారి, మీ తాతయ్యగారి పేరు వస్తుందా? మీ అసలు తండ్రి పేరు వస్తుందా చెప్పలేదు. దత్తతకు సంబంధించిన ఏమైనా పత్రాలు వున్నాయా. తండ్రిగా మీ తాతగారి పేరు వస్తే మీ తాతగారికి వారసునిగా ఉంటే, మీ తండ్రిగారి ఆస్తిలో మీ సోదరులకు హక్కు ఉంటుంది. మీరు మీ తాతగారి వారసుడుగా లేకుండా మీ అసలు తండ్రిగారి పేరుతో వారి కుమారుడిగానే వ్యవహరిస్తుంటారు. మీరు మీ సహోదరులపై, తీర్పుపై పార్టీషియన్ దావా వేసుకోవాలి. మీకు తాతయ్యగారి ఆస్తి దక్కి ఉంటే ఆస్థికోసం, తల్లిని సహోదరులని దూరం చేసుకోవడం మాత్రం మంచిది కాదు.

క్యాబేజీ గారెలు

కావలసిన వస్తువులు

క్యాబేజీ	:	పావు కేజీ
ఉల్లిపాయలు	:	రెండు
అల్లం	:	ఒక ముక్క
కొత్తిమీర	:	ఒక కట్ట
జీలకర్ర	:	ఒక స్పూన్
మినప్పప్పు	:	అర కేజీ
పచ్చిమిర్చి	:	పది
కరివేపాకు	:	రెండు రెబ్బలు
నూనె	:	ఒక కేజీ
ఉప్పు	:	తగినంత

తయారుచేసే విధానం:

క్యాబేజీ సన్నగా కట్ చేసుకోవాలి. కుక్కర్లో ఆవిరి మీద ఉడికించుకోవాలి. పలుచి బట్టపై వేసి గట్టిగా పిండి పక్కన పెట్టుకోవాలి. మినప్పప్పు నీళ్ళలో పోసి నానబెట్టుకోవాలి. కడిగి మిక్సీలో వేసి రుబ్బాలి. ఉల్లిపాయలు, పచ్చిమిర్చి, అల్లం సన్నగా తరగాలి. కొత్తిమీర, కరివేపాకు కూడా కట్ చేసుకోవాలి. వీటన్నింటినీ మినపపిండిలో వేసి కలపాలి. జీలకర్ర, ఉప్పు కూడా వేసి కలపాలి. పొయ్యి మీద బాండీ పెట్టి నూనెపోసి కాగనివ్వాలి. బాగా కాగాక ఈ పిండిని పల్చగా గారెలుగా చేసుకొని నూనెలో వేయాలి. బాగా కాలనివ్వాలి. కాలిన తరువాత తీసివేయాలి. ఇవి వేడివేడిగా తింటే బాగుంటాయి. వీటిలోకి చట్నీ అవసరం లేదు. కావలసిన వారు చట్నీతో కూడా తినవచ్చు.

గోధుమలతో లడ్డూలు

కావలసిన వస్తువులు

గోధుమలు	:	ఒక గ్లాసు
ఎండుకొబ్బరి	:	ఒక చిప్ప
జీడిపప్పు	:	10 గ్రాములు
నెయ్యి	:	అరగ్లాసు
గసగసాలు	:	50 గ్రాములు
బెల్లం పొడి	:	ఒక గ్లాసు
యాలకులు	:	పది
కిస్‌మిస్	:	పది గ్రాములు
తెల్లనువ్వులు	:	50 గ్రాములు

తయారుచేసే విధానం:

గోధుమలు రాళ్లు లేకుండా శుభ్రం చేసుకోవాలి. వీటిని కడిగి ఆరబోయాలి. బాగా ఎండిన తరువాత దోరగా వేపుకోవాలి. వీటిని మంచి సువాసన వచ్చే వరకు వేపాలి. బాగా ఆరిన తరువాత పొడి కొట్టుకోవాలి. కిస్‌మిస్, జీడిపప్పు, గసగసాలు, తెల్లనువ్వును విడివిడిగా నెయ్యి వేసి దోరగా వేపుకోవాలి. కొబ్బరి తురుముకోవాలి. బెల్లం కూడా మెత్తగా పొడికొట్టి కలపాలి. వీటన్నిటినీ మిక్స్ చేయాలి. నెయ్యి బాగా వేడి చేసి ఈ పిండిలో పోసి కలపాలి. వీటిని లడ్డూల్లాగా కట్టుకోవాలి. ఇవి మంచి వాసనతో చాలా రుచిగా వుంటాయి. ఇరవై రోజుల వరకు నిల్వ ఉంటాయి.

విద్యార్థి, ఉద్యోగార్థుల సమాచార మార్గదర్శి

- ఇంగ్లీష్ కమ్యూనికేషన్ స్కిల్స్
- కొత్త కోర్సుల వివరాలు
- ఉద్యోగార్థులకు 'ఎంప్లాయ్‌మెంట్ ఆపార్చునిటీస్'
- 'కంప్యూటర్ ఛానెల్'లో ఐ.టి.న్యూస్
- విద్యావేత్త ఐఐటి రామయ్యగారి 'మాథ్స్ స్కిల్స్'
- పోటీ పరీక్షల మెటీరియల్, మోడల్ పేపర్స్
- కెరీర్ గైడెన్స్
- ప్రతివారం ఓ ప్రత్యేక సమాచారం
- 'వ్యక్తిత్వవికాసం'

దీపిక

చందాదారులుగా చేరండి

సమాచారం

మీ ముంగిట నిలుస్తుంది

ఇలా అందరికీ అవసరమైన సమాచారమందించే

ఏకైక విద్యా ఉద్యోగ వారపత్రిక

అమూల్యమైన సమాచారం అతి స్వల్పధరకే

దీపిక చందా వివరాలు

సంవత్సర చందా: ఏజెంటు ద్వారా రూ.150లు, పోస్టు ద్వారా రూ.160లు

అర్ధసంవత్సర చందా : ఏజెంటు ద్వారా రు.80లు, పోస్టుద్వారా రూ.85లు

మీ అడ్రసు తెలుపుతూ చందాలను ఎం.ఓ./డి.డి. రూపంలో పంపించగలరు.

మా అడ్రసు : 1-1-298/4, స్ట్రీట్ నెం.1, అశోక్‌నగర్, హైదరాబాద్. ఫోన్: 276645420, 27663761

మేనేజర్: 27673787, ఫ్యాక్స్: 2763921.

Website: www.prajasakti.com, e-mail: prajasakti@hotmail.com